జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

నిజామాబాద్ | మంగళవారం 28 ఏప్రిల్ 2026 | సంపుటి : 16 | సంచిక : 99 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# యూరియా కోసం అష్టకష్టాలు

## రైతుభరోసా అందకపోవడంతో అవస్థలు..

## ధాన్యం అమ్ముకునేందుకు తీరని తంటాలు

## బోనస్ చెల్లింపులు లేక డీలా పడుతోన్న రైతు

## కేసీఆర్ పరిపాలనను కొనియాడుతోన్న కర్షక లోకం

## రైతులకు అండగా నిలుస్తోన్న భారత రాష్ట్ర సమితి నేతలు

**నిజామాబాద్**

అన్నదాతలు అల్లాడుతున్నారు. ప్రజాపాలనలో భరోసా లేక ఆగమాగం అవుతున్నారు. పంటల సాగు కష్టతరమైంది. సాఫీగా సాగాల్సిన వ్యవసాయం అష్టకష్టాల మధ్య కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కంటి మీద కునుకు లేకుండా పోతోంది. సాగుకు కరెంట్ సక్కగా రావడం లేదు. 24గంటల ఉచిత విద్యుత్ నామ మాత్రంగానే మారింది. సమయానికి ఎరువులు, విత్తనాలు అందడం లేదు. యూరియా సంచి కోసం ప్రాణాలు తెగించి కొట్లాడాల్సి వస్తోంది. యాప్ పేరిట తెచ్చిన కొత్త నిబంధన తలపోటుగా మారింది. సాగుకు నీళ్లు కరువయ్యాయి. పెట్టుబడికి సాయం అరకొరగానే అందుతోంది. పెట్టుబడి ఖర్చులు పెరిగి నష్టాలు మినహా లాభాలు గగనమైంది.తెలంగాణ వార్తలు ఇలా చెప్పుకుంటూ పోతే రైతుకు ఎదురవుతోన్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. అకాల వర్షాలు మూలంగా ఆరుగాలం శ్రమించిన కష్టమంతా మట్టిపాలవుతోంది. తడిసిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. ధాన్యం కుప్పలు పోసి కాంటాల కోసం వేచి చూడటం, కాంటాలు వేసిన తర్వాత లారీల కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే రైతులకు ముప్పు తిప్పలు తప్పడం లేదు. అయినప్పటికీ కర్షకుల కన్నీళ్లను తుడిచేందుకు పాలకులు కనికరం చూపించడం లేదు. కనీసం సమీక్షలు, సమావేశాలు పెట్టడం లేదు. యంత్రాంగాన్ని పరుగులు తీయించడం లేదు. రైతు బాధను రైతుకే వదిలేయడంతో అన్నదాత అల్లాడిపోతున్నాడు. రైతు పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుంటే బీజేపీ మౌనంగా ఉండి పోతోంది. పరోక్షంగా కాంగ్రెస్‌కు సపోర్ట్ చేస్తోందన్నదని రైతులు అభిప్రాయపడుతున్నారు.

**రైతుకు అరిగోస...**

రెండున్నరేళ్ల ప్రజాపాలనలో రైతులకు వింత అనుభవం ఎదురవుతోంది. ఉమ్మడి జిల్లాలో కేసీఆర్ పాలనలో రైతుకు ఇసుమంతైనా ఇబ్బంది వాటిల్లలేదు. సమయానికి ఎరువులు, విత్తనాలు, నిరంతరం ఉచిత విద్యుత్, బీడు భూములకు సాగు నీళ్లు, పుష్కలంగా చెరువుల్లో నీటి మట్టం, ఉబికి వచ్చే భూగర్భ జలం ఇలా చెప్పుకుంటూ పోతే పంటల సాగు ఒక పండుగలా కనిపించేది. రైతు ముఖంలో హుషారు ఉండేది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అదంతా ఆవిరి అయిపోయింది. రైతుకు దినదిన గండం మాదిరిగానే వ్యవసాయం మారి పోయింది. ఇచ్చిన హామీలు నెరవేరడం లేదు. కనీస సౌకర్యాలు సమయానికి చేకూరడం లేదు. యూరియా కోసం రేవంత్ రెడ్డి పరిపాలనలో భారీ వరుసలతో రైతులు డీలా పడాల్సి వచ్చింది. ఒకప్పుడు ఆటో డ్రైవర్‌కు డబ్బులిస్తే పొలం గెట్ల వద్ద సంచులు దింపేది. ఇప్పుడు డబ్బులు చేతిలో పట్టుకుని తిరిగితే కూడా చేతికి ఒక్క సంచి రావడం లేదు. యూరియా బస్తా కోసం యాప్‌లో ఆపసోపాలు పడాల్సి వస్తోంది.

# ధాన్యం బస్తాకు రూపాయి చెల్లించాల్సిందే



ప్రతి బస్తాకు అదనంగా చెల్లించాల్సిందే..?

ఐకెపి సెంటర్ లో ధాన్యం పుష్కలం.. ధాన్యం కొనుగోలులో జాప్యం..

తీవ్రమైన లారీల కొరత.. ఐకెపి సిబ్బంది మాకేం తెలవదు.

సెంటర్ ఇన్చార్జి సెంటర్ వద్ద ఉండరు.అధికారుల జోక్యంతో సమస్య కు పరిష్కారం..

రైతుల ఆవేదనను పట్టించుకోండి



# బోధనలో ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి

**ప్రజా జ్యోతి బోధన్ మే. 12.** నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని నర్సి రోడ్డు వెళ్లే రహదారిలో ఉన్న పెద్ద హనుమాన్ దగ్గర జయంతి చాలా ఘనంగా జరిపారు కుండల హనుమాన్ మందిరం మంగళవారం ఘనంగా పూజలు చేయడం స్వాములు పాటలు పాడడం జరిగింది పెద్ద హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు ఆలయానికి వచ్చి భక్తుల అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పోలీసుల సమర్ధవంతమైన దర్యాప్తు

**హత్య కేసు నిందితుడికి జీవిత ఖైదు ?15,000 జరిమానా**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,**



**కామారెడ్డి ప్రతినిధి మే 12. (ప్రజాజ్యోతి)** అత్యాశ, కోపం, క్షణికావేశం వంటి భావోద్వేగాలు మనిషిని నేర మార్గంలోకి నెడతాయి. డబ్బు లేదా ఆస్తి కోసం తోటి మనిషి ప్రాణం తీస్తే, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది. సమాజంలో నేరాలు పెరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ, వివాదాలను శాంతియుతంగా మరియు చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలి. వ్యక్తిగత గొడవలు, ఆస్తి తగాదాల కారణంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చివరకు జీవితాంతం జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుంది. ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసులు, నేరం చేసిన వారు ఎంతటి వారైనా సరే శాస్త్రీయ ఆధారాలతో వారిని గుర్తించి, బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు కట్టుదిట్టంగా చర్యలు కొనసాగిస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. తేది:14.11.2022 నాడు పిర్యాదిదారుడు కాసు యాదగిరి, కాట్రాల గ్రామ నివాసి. తన తమ్ముడు కోరే సాయి జగదీష్ (మృతుడు) ముంబయిలో నివసించేవాడు. మృతునికి చెందిన వ్యవసాయ భూమిని పది సంవత్సరాలుగా కుర్మా సాయిలు (నిందితుడు) కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. ఇటీవల జగదీష్ తన అన్న కూతురు పెళ్లి కోసం కొంత భూమి అమ్మడానికి గ్రామానికి రాగా, కుర్మా సాయిలు అడ్డుపడడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అనంతరం జగదీష్ కనిపించకుండా పోయాడు. గ్రామస్తుల సమాచారం మేరకు బిక్నూర్ శివారులోని ఎర్రగట్ల అటవీ ప్రాంతంలో జగదీష్ మృతదేహం సగం కాలిన స్థితిలో లభించింది. ఈ ఘటనపై భిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు వివరాల్లోకెళ్తే.. కాట్రియాల్ గ్రామానికి చెందిన జగదీష్ తన అన్న కూతురు పెళ్లి కోసం డబ్బు అవసరమవడంతో గ్రామంలోని తన రెండు ఎకరాల భూమిని అమ్మాలని నిర్ణయించుకున్నాడు. ఐదేళ్లుగా ఆ భూమిలో కుర్మా సాయిలు (నిందితుడు) కౌలుకు గంధపు చెట్లు పెంచుతున్నాడు. భూమి అమ్ముడైతే తనకు భవిష్యత్తులో వచ్చే లాభం పోతుందని భావించిన నిందితుడు, జగదీష్‌ను హత్య చేస్తే భూమిపై ఎవరూ హక్కు కోరరని భావించి పథకం రచించాడు. 2022 నవంబర్ 13న జగదీష్‌ను "మందు తాగుదాం" అంటూ తన బైక్‌పై లక్ష్మాపూర్, బిక్నూర్ ప్రాంతాలకు తీసుకెళ్లి పలుమార్లు మద్యం తాగించాడు. రాత్రి ఎర్రగట్టులో జగదీష్ తీవ్ర మత్తులో ఉన్న సమయంలో బండరాయితో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని కొద్దిదూరం ఈడ్చి గుంతలో పడేసి, శరీరంపై బట్టలు ఉంచి మద్యం పోసి నిప్పంటించి, ఆధారాలు చెరిపివేయడానికి ప్రయత్నించాడు పరిశోధనలో భాగంగా పిర్యాది ఇంటివారిని చుట్టుపక్కల వారిని విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తులు అయిన కుర్మా సాయిలు, (తండ్రి) శివరాజు ను అరెస్టు చేయడం తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. సిహెచ్. విఆర్ఆర్ వర ప్రసాద్ నిందితునికి జీవిత ఖైదు మరియు రూ.15,000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్ గౌడ్, సూర్యప్రసాద్, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య మరియు అప్పటి ఎస్ఐ కె. ఆనంద్ గౌడ్, ప్రస్తుత ఎస్ఐ డి. ఆంజనేయులు, ప్రస్తుత భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. నరేష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సిడిఓ సంజీవ రావు లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి ప్రతినిధి మే 12. (ప్రజాజ్యోతి)** మంగళవారం మాచారెడ్డి మండల కేంద్రములో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ సాయి ఆకృత్యాలు మైనర్ బాలికలు మాయ మాటలు చెప్పి లోబరుచుకొని కూల్ డ్రింక్ లో మత్తుమందు కలిపి తన ఫామ్ హౌస్ లో అనేకసార్లు అత్యాచారం చేసిన ఆయనకు ఫోక్సుకేస్ నమోదు చేయాలని వెంటనే అరెస్ట్ చేయాలని చట్టం ప్రకారము దోషిగా శిక్ష వేయాలని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ నౌసిలాల్ నాయక్ అధ్వరంలో రాస్తారోకో ధర్నా బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ బిజెపి నాయకులు దేశం కోసం ధర్మం కోసం అంటూ అనేక ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత విషయంలో ఎందుకు స్పందించడం లేదు.. ఒక మైనర్ బాలిక ను పలు సార్లు స్నేహం పేరుతో ఫామ్ హౌస్ కు రప్పించుకొని కూల్ డ్రింక్స్ లో మత్తు మందు కలిపి అత్యాచారానికి పాల్పడ్డ సంఘటనపై బీజేపీ ఇంకా ఎందుకు మౌనంగా ఉంది.. ఇక్కడ హిందు బాలికకు అన్యాయం చేసిన బండి భగీరత పై చర్యలు తీసుకోవడం లో బీజేపీ మౌనాన్ని ఏమనాలి.. కంచే చేను మేసిన చందంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కొడుకు బరితెగించి చేసిన ఈ వికృత క్రీడలో బండి సంజయ్ కు బాధ్యత లేదా.. బీజేపీ పార్టీ కి, కేంద్ర ప్రభుత్వానికి సమాజం పట్ల బాధ్యత ఉంటే వెంటనే బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి.

బండి సంజయ్ కు నీతి, నిజాయితీ ఉంటే బండి సంజయ్ ఎంపీ,, మంత్రి పదవికి రాజీనామా చేసి కేసు విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విదంగా సహకరించాలని కోరారు.. బీజేపీ దేశం కోసం, ధర్మం కోసం చేసే రాజకీయాలు ఇక్కడ నిరూపించుకోవాలని నౌసిలాల్ నాయక్ కేంద్ర మంత్రి బండి కు సవాల్ చేశారు.

ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత రావుల ప్రభాకర్, ఎస్సీ అధ్యక్షులు రామచంద్రం, మైనారిటీ అధ్యక్షులు అస్లాం , స్థానిక సర్పంచులు వివిధ గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్టాండ్ ఏర్పాటు చేయాలనీ మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నేతలు

**కామారెడ్డిలో బస్టాండ్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన మంత్రి**



**కామారెడ్డి ప్రతినిధి మే 12. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైవే ఛ ఎక్స్ ప్రెస్ ప్రత్యేక బస్టాండ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. మంగళవారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కామారెడ్డి కాంగ్రెస్ నేతల బృందం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటు విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్బంగా టిఎస్ ఆర్టీసీ ఎండి, కామారెడ్డి జిల్లా కలెక్టర్ బస్టాండ్ ఏర్పాటు సాధ్యసాధ్యాలు, స్థలం కేటాయించాలని మంత్రి ఆదేశించారు. కామారెడ్డి జిల్లా కేంద్రం ఉత్తర తెలంగాణలో ప్రముఖ పట్టణంగా విస్తరిస్తుందని పలు విషయాలు మంత్రి పొన్నం దృష్టికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తీసుకొచ్చారు. ప్రస్తుతం కామారెడ్డి పట్టణం లక్ష జనాభాకు పైగా ఉందని, ప్రస్తుతం పట్టణం నలువైపులా విస్తరిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కొత్త బస్టాండ్ విస్తీర్ణం తక్కువగా ఉండటం వల్ల రాకపోకలకు ఇబ్బందులు తలేత్తుతున్నాయి. మరోవైపు 44వ జాతీయ రహదారి విస్తరణ జరగడంతో ఆర్మూర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నాగ్ పూర్, కోరుట్ల, మెట్ పల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు కామారెడ్డి పట్టణంలోకి రావడం లేదు. నాన్ స్టాఫ్ బస్సుల కారణంగా కామారెడ్డికి రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి 44వ జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ పరంగా, ఆర్టీసీకి అనుకూలంగా భూమి ఉన్నందున అ స్థలంను కేటాయించి నాన్ స్టాఫ్ బస్టాండ్ కానీ హైవే బస్టాండ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరుచున్నాము. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో కీలకమైన కామారెడ్డి నుంచి రాకపోకలు కొనసాగించేలా హైవే బస్టాండ్ ఏర్పాటు చేయాలనీ కోరుచున్నాము. దీని కారణంగా ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు రాకపోకలు సాఫీగా జరిగే అవకాశం ఉంటుందని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. మంత్రిని కలిసిన వారిలో అడ్లూర్ కౌన్సిలర్ గడ్డమిది మహేష్, డీసీసీ ఉపాధ్యక్షులు నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, క్రెడా అధ్యక్షులు గణగోన లక్ష్మి నర్సాగౌడ్, కాంగ్రెస్ నేతలు శ్రీధర్ రావ్ ఉన్నారు.

# సోషల్ మీడియాలో వ్యూస్, లైకుల కోసం ఆత్మహత్య డ్రామా

**యువకుడిపై కామారెడ్డి పోలీసులు కేసు నమోదు**

**మీ 'లైకుల' సరదా.. పోలీసుల 'సమయం' వృథా: ఆత్మహత్య డ్రామా**

**జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర**




**కామారెడ్డి ప్రతినిధి మే 12. (ప్రజాజ్యోతి)** సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ అయిన ఇన్‌స్టాగ్రామ్‌లో వ్యూస్ మరియు లైక్స్ కోసం "ఆత్మహత్య చేసుకుంటున్నాను" అన్నట్లుగా వీడియో రూపొందించి పోస్ట్ చేసిన యువకుడిపై కామారెడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలలోకి వెళ్తే,.. రెడ్లాన్ రోహిత్ అనే యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు భావోద్వేగ వీడియో రూపొందించి పోస్ట్ చేయడంతో, విషయం గమనించిన కామారెడ్డి పట్టణ పోలీసులు వెంటనే అప్రమత్తమై అతని ఇంటికి వెళ్లి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా, తాను కేవలం సోషల్ మీడియాలో వ్యూస్ మరియు లైక్స్ సంపాదించుకోవాలనే ఉద్దేశంతో ఆ వీడియో రూపొందించినట్లు రోహిత్ తెలుపడం జరిగింది. ఈ ఘటన కారణంగా పోలీసులు అత్యవసర పరిస్థితిగా భావించి వెంటనే స్పందించాల్సి రావడం వల్ల విలువైన పోలీసు సమయం మరియు వనరులు వృథా అయినట్లు కామారెడ్డి ఇన్స్పెక్టర్ నరహరి తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత చట్టాల ప్రకారం అతనిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, సోషల్ మీడియాలో కొన్ని లైకులు, వ్యూస్ కోసం ప్రాణాలతో చెలగాటం ఆడుతూ 'ఆత్మహత్య డ్రామాలు' చేయడం అత్యంత బాధ్యతారాహిత్యం. మీ ఒక్క తప్పుడు పోస్ట్ వల్ల పోలీస్ యంత్రాంగం మొత్తం అత్యవసర పరిస్థితిగా భావించి పరుగులు తీయాల్సి వస్తుంది. గుర్తుంచుకోండి.. పోలీసుల విలువైన సమయం మరొకరి ప్రాణాన్ని కాపాడటానికో లేదా ఆపదలో ఉన్న బాధితులకు సాయం చేయడానికో ఉపయోగపడాలి. ఇలాంటి నిర్లక్ష్యపూరిత చర్యల వల్ల పోలీసుల సమయం వృథా అయితే, నిజంగా ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి సాయం అందడంలో ఆలస్యం జరగొచ్చు. యువత రీల్స్, సోషల్ మీడియా మోజులో పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, కష్టపడి చదువుకుని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని ఎస్పీ సూచించారు. తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టేలా ముందుకు సాగాలని, క్షణికమైన గుర్తింపు కోసం తప్పుదారులు పట్టవద్దని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పనిచేసే పోలీసుల సమయాన్ని వృథా చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి స్పష్టం చేశారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 12** బీబిపేట మండల కేంద్రంలో చెరువు కట్ట వద్ద ఉన్న హనుమాన్ మందిరంలో ఎస్ ఎస్ సి 2001-2002 బ్యాచ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఉదయం7.30 ని. లకు సింధూర పూజ అనంతరం 8.30 ని లకు గణపతి హోమం, నవగ్రహ హోమం, హనుమాన్ హోమము నిర్వహించడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 1.30ని. లకు మహా అన్న ప్రసాద వికరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, గ్రామ సెక్రెటరీ రమేష్ కుమార్, గ్రామ వార్డు సభ్యులు, పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, హనుమాన్ భక్తులు మరియు బ్యాచ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం.



**నాగిరెడ్డిపేట్,మే12(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ 9వ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి కళ్యాణం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం సంఘ సభ్యులు అమ్మవారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు చేశారు.ఆలయంలో వేదపండితుడైన సిద్దేశ్వరశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య గణపతి పూజ,పుణ్యావాచనం,నవగ్రహ మండపం ఆరాధన వాస్తు పూజ నిర్వహించారు.అనంతరం జమదగ్ని, రేణుకామాత అమ్మవార్లకు కళ్యాణం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు సంతోష్ గౌడ్,వంశీకృష్ణ గౌడ్,సాయాగౌడ్,మహేందర్ గౌడ్,యాదాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు...

**సర్వం సిద్ధం చేసిన అధికారులు**

నాగిరెడ్డిపేట్,మే12(ప్రజాజ్యోతి): నేటి నుంచి జరిగే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు చీఫ్ సూపెరిండేంట్ వినోద ఓ ప్రకటనలో పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 13 నుంచి 20 వరకు సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని మొత్తం 150 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు.ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు,మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి.బుధవారం జరిగే తెలుగు పరీక్షకు 72 మంది విద్యార్థులు హాజరవుతారని ఈ విద్యార్థులు కోసం నలుగురు ఇన్విజిలేటర్ ను నియమించినట్లు ఆమె తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**నాగిరెడ్డిపేట్,మే12(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో ఆంజనేయస్వామి దేవాలయాలను ప్రత్యేకంగా రంగురంగు పూలు, పచ్చని తోరణాలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారినీ దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది .చీనూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో జయంతి సందర్భంగా గ్రామ




సర్పంచ్ మురళి గౌడ్ భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి సన్మానం

**సదాశివనగర్, మే 12 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల మహిపాల్ రెడ్డి. ని మంగళవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలలో పాల్గొని నిర్మించుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నా రెడ్డి సుధాకర్ రెడ్డి. ఉప సర్పంచ్ మార రమేష్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడి

**కామారెడ్డి ప్రతినిధి మే 12. (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలోని రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), తుమ్మల నాగేశ్వర్ రావు మరియు ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు ప్రభుత్వ నిర్దేశిత విధానాల ప్రకారం సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ధాన్యం రవాణాలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, టార్పాలిన్లు, క్లీనింగ్ మెషీన్లు తదితర అవసరమైన పరికరాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమాలీల సమస్యలు ఎక్కడా తలెత్తకుండా గుత్తేదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహించిన పక్షంలో




క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు.

జిల్లాల లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని, సమస్యలు ఉన్న కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద గ్రామ స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. ప్రతి జిల్లాలో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గోదాములు అందుబాటులో లేని ప్రాంతాలలో తాత్కాలికంగా ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లలో ధాన్యం నిల్వ ఏర్పాట్లు చేయాలని సూచించారు. లారీలు అందుబాటులో లేని చోట ట్రాక్టర్లు, ఇతర రవాణా వాహనాలను వినియోగించి ధాన్యం రవాణా చేపట్టాలని తెలిపారు.

వాతావరణ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ రైతులకు తగిన సూచనలు అందించాలని, కొనుగోలు ప్రక్రియపై ప్రతికూల వార్తలు వచ్చిన సందర్భంలో జిల్లా కలెక్టర్ల పేరుతో వెంటనే రిజాయిండర్లు విడుదల చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల ద్వారానే జరగాలని, నేరుగా మిల్లులకు తరలించే చర్యలు చేపట్టవద్దని మిల్లర్లకు వివరించాలని తెలిపారు. టోకెన్ వ్యవస్థ, రసీదు విధానం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ భారీ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. డిసిఓ, డిఆర్డిఏ అధికారులు అన్ని పెండింగ్ పి పి సిలపై ప్రత్యేక దృష్టి పెట్టి ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే పూర్తి చేయాలని, రైతులకు ఎంఎస్పి చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. అలాగే అన్ని డిస్ట్రిక్ట్ మేనేజర్లు పిపిసిల వద్ద సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచి ధాన్యం లిఫ్టింగ్, రవాణా వేగవంతం చేయాలని సూచించారు. బీసీఎస్‌ఓ మిల్లుల వద్ద వాహనాల అన్‌లోడింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ మిల్లర్లతో సమన్వయం చేసుకుని వాహనాలు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ధాన్యం రక్షణ కోసం అన్ని పి పి సిలు, మిల్లుల వద్ద తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని డిఎంఓకు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, రవాణా, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ చిట్ జనరేషన్, మిల్లర్ అక్‌నాలెడ్జ్‌మెంట్ ప్రక్రియలను నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గిరి, సివిల్ సప్లై అధికారి వెంకటేష్, డిసిఓ రామ్మోహన్, వ్యవసాయ శాఖ అధికారి జ్యోతి, మార్కెటింగ్ అధికారి రమ్య, డిఆర్డిఏ సురేందర్, ఆర్టీవో శ్రీనివాస్, డి ఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం బస్తాకు రూపాయి చెల్లించాల్సిందే.

- ప్రతి బస్తాకు అదనంగా చెల్లించాల్సిందే..?
- ఐకెపి సెంటర్ లో ధాన్యం పుష్కలం
- ధాన్యం కొనుగోలులో జాప్యం
- తీవ్రమైన లారీల కొరత
- ఐకెపి సిబ్బంది మాకేం తెలవదు.
- సెంటర్ ఇన్చార్జి సెంటర్ వద్ద ఉండరు.అధికారుల జోక్యంతో సమస్య కు పరిష్కారం..
- రైతుల ఆవేదనను పట్టించుకోండి









**రామారెడ్డి మే 12 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి ఐకెపి సెంటర్ ప్రారంభమై సుమారు నెల రోజులు గడుస్తున్న వైనం. ఇన్ని రోజులలో సుమారు 50% కూడా ధాన్యం తరలింపులో జాప్యం? అదేవిధంగా హమాలీల కొరత వలన జాప్యం జరుగుతుందని సిబ్బంది తెలపడం జరిగింది. ముఖ్యంగా గత రెండు మూడు రోజుల నుండి వివిధ ప్రాంతాల నుండి హమాలీలను ఏర్పాటు చేసినప్పటికీ, తదుపరి రైతులు కూడా సంఘటితమై వరికుప్పలను స్వయంగా వారే ధాన్యాన్ని తూకం వేసుకొని లారీలు నింపి పంపడం జరిగింది. ఈ ఐకెపి సిబ్బంది బిహారి లేబర్ వాళ్లతో పనిచేస్తున్నారు. ప్రస్తుతం లారీల కొరత వలన ధాన్యం బస్తాల స్టాక్ సుమారు 6 లారీల వరకు గత 3.4 రోజుల నుండి తూకం వేసి అలాగే వదిలేశారు.అసలే ఎండాకాలం ఎండలు ముదురుతున్న వేళ, ముఖ్యంగా వాతావరణ దృశ్య వర్షాలు కురుస్తాయి అనే భయం మరోవైపు రైతుపై గుద్దిబండల తరుగు రోజురోజుకు పెరగడం వలన రైస్ మిల్లులలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది.అసలు ఈ కారణం లారీల కొరత అని రైతులు ఆవేదన వ్యక్తం చేయడం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద కొరత లేకుండా, తూకం వేసిన ధాన్యం ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు సప్లై చేయాలని ప్రభుత్వ ఆదేశాలు. అయితే ప్రభుత్వాన్నిబంధనలు తుంగలోనేనా..?

### ప్రభుత్వ పాలన అధికారి ఆదేశాలు..!

కాగితాలకే పరిమితం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనరాదు. ఇబ్బందులు ఎదురైతే కొనుగోలు సెంటర్ యొక్క నిర్వాహకుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ చెప్పడం జరిగింది. ప్రారంభ దశలో వరి ధాన్యం తూకం వేయడంలో 40 కిలోలు 600 గ్రాములు వేయాలని చెప్పడం జరిగింది. కొన్ని అనివార్య కారణాలవల్ల పాత గన్ని సంచులు ఉన్నట్లయితే మరో రెండు వందల గ్రాముల వరకు తూకం వేయాలని అన్నారు. కానీ ప్రస్తుతం ఏకంగా 42 కిలోల 250 గ్రాముల నుండి 400 గ్రాముల వరకు తూకం వేయడం జరుగుతుంది. ఈ విషయంలో తరుగు పేరిట తూకం వేస్తున్నామని నిర్వాహకులు చెప్పడం లో ఆంతర్యం ఏమిటో..?

### తీవ్రమైన లారీల కొరత..!

ప్రస్తుతం లారీలు యధావిధిగా వచ్చాయి వెళ్లాయి కానీ మంగళవారం నుండి సాయంత్రం లారీల డ్రైవర్లు లేదా వారి యాజమాన్యం కావచ్చు, ఐకెపి నిర్వాహకులు లారీలు కావాలని చరవాణి ద్వారా కోరగా లారీలు రావాలి అంటే ఒక్కో బస్తాకు ఒక్కో రూపాయి అదనంగా రైతు వాటా నుండి చెల్లించాలని అలా అయితే లారీలు రావడం జరుగుతుందని ఖారఖండిగా చెప్పడం జరిగింది. ఈ విషయమై ఐకెపి నిర్వాహకులపై రైతులు మండిపడ్డారు.

### వరి ధాన్యంలోని నిబంధనలు..!

తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వరి తూకం వేసే ప్రక్రియను ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం నిర్వహిస్తారు. సన్నంధాన్యాన్ని సర్టిఫైడ్ చేసిన తర్వాతనే తూకం వేసి మిల్లులకు పంపడం జరుగుతుందని రైతులతో తెలపడం జరిగింది.

తూకం పద్ధతి

?ఎలక్ట్రానిక్ యంత్రాల తో ఇప్పుడు దాదాపు అన్ని కేంద్రాల్లో ఖచ్చితత్వం కోసం డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను ఉపయోగిస్తున్నారు. సాధారణంగా ఒక బస్తాకు 40 కిలోల నికర బరువు ఉండేలా తూకం వేస్తారు.

?బస్తా బరువు బస్తా బరువును కలుపుకుని సాధారణంగా 500 నుండి 600 గ్రాములు మొత్తం 40.600 కిలోలు వచ్చేలా తూకం వేస్తారు.నాణ్యత ప్రమాణాలు ?తూకం వేయడానికి ముందు అధికారులు ధాన్యంలో ఈ క్రింది అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

?తేమ శాతం ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం వరిలో తేమ శాతం 17% కంటే తక్కువ ఉండాలి. తేమ ఎక్కువగా ఉంటే రైతులను ఆరబెట్టమని సూచిస్తారు.

?తాలు మరియు చెత్త ధాన్యంలో మట్టి గడ్డలు, ఎండుగడ్డి లేదా తాలు లేకుండా ఉంటేనే పూర్తి బరువుకు మద్దతు ధర లభిస్తుంది.తరుగు' నిబంధనలు

?నిజానికి ప్రభుత్వం ఎటువంటి అదనపు తరుగు తీయకూడదని నిబంధనలు విధిస్తుంది. అయితే, ఆచరణలో కొన్ని చోట్ల ?గోనె సంచుల బరువు కోసం నిర్దేశించిన దానికంటే ఎక్కువగా తూకం వేయకూడదు.

?తేమ శాతం సరిగ్గా ఉన్నప్పుడు అదనపు కిలోలు (ఉదాహరణకు బస్తాకు 1-2 కిలోలు) తీయడం నిబంధనలకు విరుద్ధం. అని పాలనాధికారి స్పష్టం చేసిన కూడా, నిర్వాహకులు పట్టించుకోవడం లేదు..?

### వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాకేష్..!

గత రెండు రోజుల నుండి

వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారి రాకేష్ కొనుగోలు సెంటర్ ను ఉదయం 6 గంటల సమయంలో విజిట్ చేయడం జరిగింది. ఈ యొక్క విషయంలో రైతులు తప్ప సెంటర్ ఇన్చార్జీలు ఎవరు ఉండడం లేదు ఎందుకో మరి? రైతులు ఎవరు కూడా ఆధైర్య పడొద్దు ప్రతి ధాన్యం గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వమే స్పష్టం చేసింది. ఈ యొక్క విషయంలో రైతులు కాస్త ఓపిక పట్టాలి నిదానంగా ఉండాలి. సన్నంధాన్యాన్ని సర్టిఫైడ్ చేసిన తర్వాతనే తూకం వేసి సరైన సమయంలో త్వరగా రైస్ మిల్లు కు పంపించాలని సెంటర్ ఇన్చార్జి బాధ్యత పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. రైతులకు ఎలాంటి సందర్భాలలో కూడా నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం ముందు జాగ్రత్త అని తెలుపుతూ ఐకెపి సెంటర్ నిర్వాహకులు రైతులకు సహకరించాలని సూచించారు.

### ఒక రూపాయి పై వివరణ కోరగా..!

రామారెడ్డి మండల తాసిల్దార్ ఉమాలత ను చరవాణి ద్వారా వివరణ కోరగా ఇప్పటికే తమ దృష్టికి వచ్చిందని ఇలాంటిది ఏమీ లేదు లారీలతో మాట్లాడడం జరిగింది. లారిల కొరత ఉండకుండా సంబంధిత సివిల్ సప్లై అధికారులకు చెప్పడం జరిగిందని, ఈ యొక్క విషయంపై పూర్తి క్లారిటీగా ఎవరు కూడా ఏ రైతు కూడా బస్తాకు రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదని లారీలు కచ్చితంగా రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలపడం జరిగిందని తెలిపారు. ఇదే విషయమై సివిల్ సప్లై అధికారులు కూడా లారీలు కచ్చితంగా వస్తాయి ఎవరు కూడా అదనంగా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ఈ విషయమై ఐకెపి సెంటర్ మండల ఇంచార్జ్ ఏపీఎంను వివరణ కోరగా అలాంటిదేం లేదు లారీ యాజమాన్యంతో మాట్లాడడం జరిగింది. సివిల్ సప్లై వాళ్లను కూడా సంప్రదించాము లారీలు కచ్చితంగా వస్తాయి. ధాన్యం బస్తాలు నిల్వ ఉన్న మాట వాస్తవమే వాటిని త్వరగా రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

### రైతు లింబాద్రి ఆవేదన..!

నా పేరు ఇస్సాయిపేట్ చిన్న లింబాద్రి ధాన్యం తీసుకొచ్చి సుమారు 20 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు కూడా తూకం వేయలేదు కారణమేమని అడగగా హమాలీల కొరత అని చెబుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల పక్షాన ప్రజా ప్రభుత్వం రైతులకు మేలుకోరి హమాలీల కొరత లేకుండా గన్ని బ్యాగుల కొరత లేకుండా లారీలు యధా విధంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా బస్తాకు రూపాయి చొప్పున రైతులే భరించాలని అంటున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

### కొండ్యాల గంగాధర్..!

నా పేరు గంగాధర్ వరి ధాన్యాన్ని తీసుకువచ్చి సుమారు 20 రోజులకు తూకం వేయడం జరిగింది తూకం వేసి మూడు రోజులు అవుతుంది. అయినా కూడా లారీలు రావడం లేదు సెంటర్లో తూకం వేసిన బస్తాలు సుమారు ఆరు లారీల వరకు ఉన్నాయని నిర్వాహకులు చెప్తున్నారు. తూకం వేసిన బస్తాలు రోజురోజుకు తరుగవుతాయని మొరపెట్టుకున్నా కూడా ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. దయచేసి ప్రభుత్వం స్పందించి తక్షణమే లారీల సమస్యను తీర్చి, బస్తాకు రూపాయి చొప్పున రైతుపై భారం పడకుండా సమస్యలు గట్టి ఎక్కించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నాను.

# బండి సంజయ్ రాజీనామా చేయాలి

కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్



**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 12** బీబీపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున బస్టాండ్ వద్ద చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిష్టానం మేరకు రాస్తా రోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీబీపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సితారి రమేష్ మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కుమారుడైన బండి భగీరథ్ ను ఫోక్సో కేసు నమోదు చేసినా కూడా అరెస్టు చేయకుండా తన కుమారుడని కాపాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కొడుకు చేసిన మైనర్ బాలికపై హత్యాచారాన్ని కత్తిపుచ్చుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి భగీర్థ? ను అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. అనంతరం మార్కెర్ కమిటీ ఛైర్మన్ పాత రాజు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ బయట నీతులు చెప్పడం కాదు తన కుమారునికి బ్యాగీరథ్ కు ఆడబిడ్డలతో ఎలా ఉండాలో నేర్పాలని మరియు కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సితారి రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు డిసిసిబి చైర్మన్ ఇంద్రసేనారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూమా గౌడ్ పట్టణ యువజన అధ్యక్షుడు మల్లు గారి మహేష్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**సదాశివనగర్, మే 12 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. రామారెడ్డి మండలం గోకుల్ తండా మలిదశ ఉద్యమకారుడు హరిచంద్. కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భరాస సీనియర్ నాయకులు శివాజీ రావు. గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్ సర్పంచ్ మోహన్ నాయక్. దేవుల మండల వివిధ సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలబైరవ స్వామికి వైశాక పూజలు



**రామారెడ్డి మే 12 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో వెలిసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో వైశాఖమాస నాలుగవ మంగళవారం సందర్భంగా స్వామివారిని లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా భక్తులతో నిర్వహించడం జరిగింది. తదుపరి భక్తులకు మహా అన్నదాన ప్రసాదనాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు, భరత్, ఆలయ అభివృద్ధి చైర్మన్ చింతల శంకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గాంధారిలో దత్తాత్రేయ స్వామి దేవస్థాన వార్షికోత్సవం

ప్రత్యేక పూజలు, హోమాలు.. భక్తులకు అన్నప్రసాదం



**గాంధారి, మే 12 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని శ్రీ గురు దత్తాత్రేయ స్వామి దేవస్థాన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నేడు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ సేవా సమితి, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.శ్రీశ్రీశ్రీ గురు మాధవానంద స్వామి వారి ఆశీస్సులతో ఉదయం 7 గంటలకు మహాసంకల్పం, గణపతి పూజ, అఖండ దీపస్థాపన కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభమవుతాయి. అనంతరం నవగ్రహ, క్షేత్రపాలక పూజలు, యోగిని, వాస్తు మండలముల సర్వతోభద్ర ప్రధాన దేవత స్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్వామి వారికి విశేష రుద్రాభిషేకం చేపట్టనున్నారు.ఉదయం 11 గంటలకు అగ్ని ప్రతిష్ఠ, స్థాపిత దేవతా హవనము, దత్తాత్రేయ హోమము శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు పూర్ణాహుతి అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.వైదిక కార్యక్రమాలను డా॥ జోషి సంతోష్ కుమార్ పర్యవేక్షించనున్నారని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, గాంధారి గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు కోరారు.

# ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఇస్రోజీవాడి సర్పంచ్ చిందం మల్లేష్

**గ్రామాభివృద్ధి ప్రజాసేవ -- సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న యువ నాయకుడు**

**ఉప సర్పంచ్ స్థాయి నుంచి సర్పంచ్ పదవివరకు ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం**

**సంపాదించిన ప్రజాప్రతినిధి**

**"గ్రామాభివృద్ధే నా లక్ష్యం -- ప్రజాసేవే నా ధర్మం" అంటూ**

**నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్**

**కామారెడ్డి రూరల్ మే 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ప్రస్తుతం గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఆయన సేవా తత్వం గ్రామ ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్న చిందం మల్లేష్ నాయకత్వం ప్రస్తుతం మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చిన్ననాటి నుంచే గ్రామ ప్రజలతో మమేకమై సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగిన మల్లేష్, గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందారు. గ్రామంలోని యువత, రైతులు, మహిళలు, వృద్ధులు ఇలా ప్రతి వర్గ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ గ్రామ ప్రజల అభిమానాన్ని సంపాదించారు. ప్రజల సమస్యలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా ఆయనకు మంచి పేరు వచ్చింది. గ్రామ ప్రజల విశ్వాసంతో గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్‌గా ఎన్నికైన ఆయన, తన పదవీకాలంలో ప్రజలకు మరింత చేరువయ్యారు. గ్రామంలో ఉన్న సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు, పారిశుధ్య సమస్యలు, రహదారుల మరమ్మతులు, వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, చెత్త సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం అధికారులతో సమన్వయం చేసుకుంటూ అనేక పనులను చేపట్టారు.

ఉప సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రజల విశ్వాసాన్ని మరింతగా గెలుచుకున్నారు.



గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. ప్రజల పట్ల ఆయన చూపిన సేవాభావం, నిబద్ధతను గుర్తించిన గ్రామ ప్రజలు అనంతరం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆయనను సర్పంచ్‌గా ఘన విజయం సాధింపజేశారు.

సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మరింత వేగంగా అడుగులు వేస్తున్నారు. గ్రామంలోని ప్రతి వాడలో అభివృద్ధి పనులు జరిగేలా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల ఏర్పాటు, తాగునీటి సదుపాయాల మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, గ్రామ పరిశుభ్రత, పచ్చదనం పెంపు వంటి అనేక పనులను చేపడుతున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామంలో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకుంటూ ప్రతి రోజు శుభ్రత పనులను పర్యవేక్షిస్తున్నారు. గ్రామ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ "పరిశుభ్ర గ్రామం -- ఆరోగ్యకర జీవనం" అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

గ్రామంలో పచ్చదనం పెంపు కోసం మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ యువతను, విద్యార్థులను మొక్కల సంరక్షణలో భాగస్వామ్యం చేస్తున్నారు. గ్రామంలో చెట్లు పెరిగితే వాతావరణ మార్పులకు కొంతవరకు పరిష్కారం లభిస్తుందని పేర్కొంటూ పచ్చదనానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా, మహిళలకు సంక్షేమ పథకాలు, వృద్ధులకు పింఛన్లు, విద్యార్థులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు సహాయం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామ ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. ఉపాధి హామీ పథకం పనులను పారదర్శకంగా నిర్వహిస్తూ గ్రామ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఉపాధి పనుల ద్వారా గ్రామంలో చెరువుల అభివృద్ధి, కాలువల శుభ్రత, రహదారుల మెరుగుదల వంటి పనులు చేపడుతూ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కూలీలకు సమయానికి వేతనాలు అందేలా అధికారులతో సమన్వయం చేస్తున్నారు.

విద్యాభివృద్ధికి కూడా ఆయన ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ వారికి ప్రోత్సాహం అందిస్తున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధిపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. యువతకు ప్రోత్సాహం అందిస్తూ క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రేరేపిస్తున్నారు. యువత గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరుతూ వారికి మార్గనిర్దేశం చేస్తున్నారు. గ్రామంలో ఐక్యత పెంపొందించేందుకు యువకులతో కలిసి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, జాతరలు, పండుగలు, బోనాలు, సామాజిక సేవా కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో సహకరిస్తూ ప్రజలతో కలిసి పాల్గొంటున్నారు. గ్రామ ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ప్రతి కార్యక్రమాన్ని సమిష్టిగా నిర్వహించేలా కృషి చేస్తున్నారు. గ్రామంలో సామరస్య వాతావరణం నెలకొనేలా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోతూ ఆదర్శ నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు.

ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ సహాయం చేయడంలో ముందుండే వ్యక్తిగా చిందం మల్లేష్‌కు గ్రామంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు, పేద కుటుంబాల ఇబ్బందులు వంటి సందర్భాల్లో వెంటనే స్పందిస్తూ ఆర్థిక సహాయం, ఇతర సహకారం అందిస్తున్నారు. సేవా కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర కూడా ముఖ్యమని భావిస్తూ మహిళా సంఘాలకు ప్రోత్సాహం అందిస్తున్నారు. మహిళలు ఆర్థికంగా బలపడాలని కోరుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. గ్రామంలోని మహిళల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. "ప్రజల ఆశీస్సులు, సహకారంతోనే నేను ఈ స్థాయికి వచ్చాను. గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి కోసం మరింత కృషి చేస్తాను. ఇస్రోజీవాడిని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం" అని గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా చిందం మల్లేష్ సేవలను ప్రశంసిస్తూ ఆయన నాయకత్వంలో గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# ఇంద్రనగర్ కాలనీలో విషాదం

**మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన 20వ వార్డు కౌన్సిలర్ కళ్లెం సావిత్రి సత్యం**

**రూ.3,000 ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటిన**

**ప్రజాప్రతినిధులు -- బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన స్థానిక నాయకులు**

**కామారెడ్డి రూరల్ మే 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి పట్టణంలోని 20వ వార్డు పరిధిలోని ఇంద్రనగర్ కాలనీలో నివాసం ఉంటున్న షేక్ హుస్సేన్ మృతి చెందడం కాలనీలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబానికి అండగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న 20వ వార్డు కౌన్సిలర్ కళ్లెం సావిత్రి సత్యం వెంటనే స్పందించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న కౌన్సిలర్ కళ్లెం సావిత్రి సత్యం తనవంతు



సహాయంగా రూ.3,000 ఆర్థిక సాయం అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తామని, ప్రజల సమస్యలు తమ సమస్యలేనని ఆమె పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి, ఎలాంటి అవసరం ఉన్నా తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు మరియు యువకులు మాట్లాడుతూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో ఇలాంటి సేవాభావం కలిగిన నాయకులు ఉండడం ప్రజలకు ధైర్యాన్నిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రఫిక్, జాఫర్, అహ్మద్, ఆజాం తదితరులు పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే కాలనీకి చెందిన పలువురు ప్రజలు, యువకులు హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చారు.

షేక్ హుస్సేన్ మృతి పట్ల ఇంద్రనగర్ కాలనీ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబం పట్ల అందరూ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఇలాంటి సమయంలో సమాజం మొత్తం బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ప్రజా సేవలో ముందుండే ప్రజాప్రతినిధులు కష్టకాలంలో బాధిత కుటుంబాలను ఆదుకోవడం సమాజానికి ఆదర్శమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఇస్రోజీవాడి గ్రామంలో జనాభా లెక్కల సర్వే ప్రారంభం

**ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న అధికారులు**

**ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు జనాభా సర్వే కీలకం**

**ప్రజలు పూర్తి సహకారం**

**అందించాలని అధికారుల విజ్ఞప్తి**

**కామారెడ్డి రూరల్ మే 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో ఈరోజు జనాభా లెక్కల సర్వే కార్యక్రమాన్ని అధికారులు విస్తృతంగా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు చేపడుతున్న ఈ సర్వే కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలు, వారి వృత్తులు, విద్యా స్థాయి, నివాస పరిస్థితులు, ప్రభుత్వ పథకాల లబ్ధి తదితర వివరాలను నమోదు చేశారు. గ్రామ ప్రజలు కూడా అధికారులకు సహకరిస్తూ అవసరమైన సమాచారాన్ని అందించారు. జనాభా లెక్కల సర్వే దేశాభివృద్ధిలో అత్యంత కీలకమైన ప్రక్రియగా భావించబడుతుంది. గ్రామాలు, పట్టణాల అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం ప్రభుత్వానికి ఎంతో ఉపయోగపడుతుంది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై ప్రభుత్వాలు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ సర్వే దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా సరైన సమాచారం అందించాలని కోరారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కేవలం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల కోసం మాత్రమే వినియోగిస్తారని స్పష్టం చేశారు. ప్రజలు సహకరిస్తే సర్వే



ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు.

గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు ఉదయం నుంచే ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలను నమోదు చేశారు. కుటుంబ సభ్యుల సంఖ్య, వయస్సులు, ఉద్యోగాలు, విద్యార్హతలు, ప్రభుత్వ పథకాల లబ్ధి, గృహ పరిస్థితులు వంటి అంశాలను నమోదు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం సర్వేలో భాగస్వామ్యం కావాలని సూచించారు. గ్రామ సెక్రటరీ కల్పన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబ వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా ప్రజలకు అందాలంటే ఖచ్చితమైన జనాభా లెక్కలు అవసరమని చెప్పారు. గ్రామ ప్రజలు కూడా సర్వే అధికారుల పనిని అభినందిస్తూ పూర్తి సహకారం అందించారు. కొంతమంది గ్రామస్థులు మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు గ్రామానికి వచ్చి ప్రజల సమస్యలు, పరిస్థితులు తెలుసుకోవడం మంచి పరిణామమని పేర్కొన్నారు. సర్వే ద్వారా గ్రామ అవసరాలు ప్రభుత్వ దృష్టికి వెళ్లే అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు సతీష్, రంజిత, గ్రామ సెక్రటరీ కల్పన, కరబర్ రాకేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో సర్వే కార్యక్రమం కొనసాగింది.

జనాభా లెక్కల సర్వే ద్వారా గ్రామాల అసలు పరిస్థితులు ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేయబడతాయని, తద్వారా గ్రామీణాభివృద్ధికి మరిన్ని నిధులు, పథకాలు అందే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఇస్రోజీవాడి గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# తండ్రి బాటలో తనయుడు...

**కామారెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా అన్మాల రామ్‌కుమార్ ఎన్నిక**



**కామారెడి రూరల్ 12 ప్రజా జ్యోతి** రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుంటూ, ప్రజాసేవలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్నారు కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన యువ నాయకుడు అన్మాల రామ్‌కుమార్ తాజాగా ఆయన కామారెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువతలో మంచి పట్టున్న నాయకుడిగా పేరుగాంచిన రామ్‌కుమార్ నియామకంపై కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామ యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రాజకీయ నేపథ్యం --**

**తండ్రి అడుగుజాడల్లో..**

రామ్‌కుమార్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో దశాబ్దాల అనుబంధం ఉంది. ఆయన తండ్రి అన్మాల గంగయ్య 1985 నుండి 2000 వరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలందించారు. 1991లో చిన్నమల్లారెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు. తండ్రి అందించిన స్ఫూర్తితోనే రామ్‌కుమార్ రాజకీయ రంగప్రవేశం చేశారు.

**వరుస విజయాలతో దూకుడు..**

గత ఏడాది వార్డు సభ్యుడిగా ఎన్నికై గ్రామాభివృద్ధిలో చురుగ్గా పాల్గొన్న రామ్‌కుమార్, ప్రజల మన్ననలు పొందారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వరుసగా రెండోసారి విజయం సాధించి తన నాయకత్వ పటిమను చాటుకున్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, యువత సమస్యలపై స్పందించే గుణమే ఆయనను ఈ స్థాయికి చేర్చాయని స్థానికులు పేర్కొంటున్నారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం.**

మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రామ్‌కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.గూడెం శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..రాబోయే రోజుల్లో యువతను కాంగ్రెస్ పార్టీ వైపు భారీగా ఆకర్షించడమే నా ప్రథమ లక్ష్యం. గ్రామాభివృద్ధి కోసం, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తాను." అని ఆయన స్పష్టం చేశారు.

తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందంజలో ఉన్న రామ్‌కుమార్, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకాంక్షిస్తున్నారు...

# గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకొని ఇంటి నిర్మాణం చేపట్టాలి.. నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగం.

**(నందిపేట్ ప్రజా జ్యోతి ):** గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకున్న తర్వాతనే ఇంటి నిర్మాణం చేపట్టాలని గ్రామంలోని మేస్త్రీలకు నందిపేట సర్పంచ్ ఎర్రం లింగం ఆదేశించారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మేస్త్రీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే ప్రతి నిర్మాణం గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం ఉండాలని స్పష్టం చేశారు. ఇల్లు నిర్మించే



ముందు తప్పనిసరిగా అనుమతి పొందాలని, సెట్‌బ్యాక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రహదారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా మెట్లు నిర్మించాలని, గ్రామంలోని 20 అడుగుల రోడ్లను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామాభివృద్ధి, భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సర్పంచ్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ సంస్థ ద్వారా రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని కోరిన తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డిలి

**సిరికొండ( ప్రజా జ్యోతి )మే 12** సిరికొండ మండలం కొండూరు గ్రామంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వ విత్తనాల పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి గారు మాట్లాడుతూ రైతులకు తెలంగాణ సీడు సంస్థ ద్వారా నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచడం జరుగుతుంది తెలిపారు, ప్రభుత్వం



గుర్తించిన ఎనిమిది రకాల విత్తనాలు రైతులు సాగు చేయాలని సూచించారు. రైతులకు బిపిటి 5204, కేఎన్ఎం 1638, ఆర్ఎన్ఆర్ 15048, వరి విత్తన రకాలు అందుబాటులో ఉన్నావని సూచించారు. రైతులు ప్రైవేట్ కంపెనీల విత్తనాల సాగును తగ్గించుకొని ప్రభుత్వ సంస్థ ద్వారా వారి విత్తనాలు తీసుకోవాలని కోరారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ శ్రీ తాహీర్ బీన్ గారు మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. కీరకమైన పంట వేయడం వలన నెల సార్వంతం కోల్పోయి మార్కెట్లో డిమాండ్ కుమించి సప్లై ఉండడం వల్ల డిమాండ్ తగ్గే అవకాశం ఉందని చూపించారు. ఆయిల్ పంప్ అంట పప్పు దినుసులు సాగు చేయడం వల్ల రైతులకు మంచి లాభాలు ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లతా భాస్కర్, పాక్స్ చైర్మన్ గంగాధర్, కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్ రవి, తెలంగాణ సీడ్ డి ఎం రఘు, డిసిసి ఎర్రన్న, ఝశీ నర్సయ్య మరియు రైతులు పాల్గొనారు.

# ఇంటర్ విద్యార్థి కి సన్మానం.

**(డొంకేశ్వర్ ప్రజా జ్యోతి ):** ఇంటర్ పరీక్షల్లో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చిన సమ్మెట ప్రణవ్ తేజ్ గౌడ్‌ను డొంకేశ్వర్ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో సంఘం నాయకులు విద్యార్థి ప్రతిభను



అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఎం. నారగౌడ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ గౌడ్, గౌరవ అధ్యక్షులు దశగౌడ్, డి. సాయగౌడ్, నగేష్ గౌడ్, అన్నారం నర్సాగౌడ్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ముందుచూపుతో ముందుకు సాగుతున్న క్యాసంపల్లి సర్పంచ్ అడపా శ్యామ్

**వర్షాకాలంలో జీపీ వర్కర్ల భద్రత కోసం ఆటోమేటిక్ టైమర్ ఏర్పాటు**

**విద్యుత్ ప్రమాదాలకు అడ్డుకట్ట వేస్తూ వినూత్న నిర్ణయం**

**అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజా సంక్షేమంలో జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్న క్యాసంపల్లి గ్రామం**



**కామారెడ్డి రూరల్ మే 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామం ప్రస్తుతం అభివృద్ధి బాటలో వేగంగా దూసుకుపోతూ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. గ్రామ ప్రజల సంక్షేమం, గ్రామ పంచాయతీ సిబ్బంది భద్రత, గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం వంటి ప్రతి అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ సేవలను గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. గ్రామంలో సమస్యలు వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే జాగ్రత్త చర్యలు తీసుకుంటూ ప్రజలకు భరోసా కల్పించడం ఆయన ప్రత్యేకతగా మారింది. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ వర్కర్ల భద్రత కోసం విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేకంగా ఆటోమేటిక్ టైమర్‌తో కూడిన ఫ్లేజ్ వైరు వ్యవస్థను ఏర్పాటు చేయించడం గ్రామంలో చర్చనీయాంశమైంది. సాధారణంగా వర్షాకాలంలో విద్యుత్ లీకేజీలు, షార్ట్‌సర్క్యూట్‌లు, విద్యుత్ షాక్‌లు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గ్రామ పంచాయతీ సిబ్బంది వీధి దీపాలు, మోటార్లు, ఇతర విద్యుత్ పనులు నిర్వహించే సమయంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ టైమర్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా నిర్దిష్ట సమయాల్లో ఆటోమేటిక్‌గా ఆన్, ఆఫ్ అయ్యే విధంగా సాంకేతిక మార్పులు చేశారు. దీని వల్ల అనవసర విద్యుత్ వినియోగం తగ్గడమే కాకుండా వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో పనిచేసే జీపీ వర్కర్లకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ మాట్లాడుతూ, "గ్రామంలో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రత కూడా గ్రామ పంచాయతీ బాధ్యతే. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశముండటంతో ముందుగానే చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నాం. గ్రామ ప్రజలకు, గ్రామ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటాం" అని తెలిపారు. అడపా శ్యామ్ నాయకత్వంలో క్యాసంపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారు. వీధుల్లో చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, కాలువల నిర్మాణం, హరితహారం కార్యక్రమాలు వంటి అనేక పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని అందించాలనే లక్ష్యంతో సర్పంచ్ నిరంతరం శ్రమిస్తున్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "క్యాసంపల్లి గ్రామం గతంతో పోలిస్తే ఎంతో మారింది. అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ సమస్యలు వచ్చిన తర్వాత కాకుండా ముందే పరిష్కారాలు చూపిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఆయన పడుతున్న కష్టం అభినందనీయం" అని పేర్కొన్నారు.

యువత కూడా సర్పంచ్ సేవలను ప్రశంసిస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నారు. గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో యువతను భాగస్వామ్యం చేస్తూ సామాజిక బాధ్యతపై చైతన్యం కల్పిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో గ్రామ ప్రజలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం వల్ల గ్రామంలో ఐక్యతా వాతావరణం నెలకొంది. మండల స్థాయిలోనే కాకుండా జిల్లాలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రామాల్లో క్యాసంపల్లి ఒకటిగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర గ్రామాల ప్రజలు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న సర్పంచ్ అడపా శ్యామ్ నాయకత్వంలో క్యాసంపల్లి గ్రామం మరింత అభివృద్ధి సాధించి జిల్లాలో ఆదర్శ గ్రామంగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఆదర్శ గ్రామం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తీమ్మక్కపల్లి సర్పంచ్ గుర్రపు లక్ష్మి

**గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రజాప్రతినిధి**

**సోలార్ లైట్లు నుంచి హరితహారం వరకు...**

**పారిశుద్ధ్యం నుంచి ప్రజా సమస్యల పరిష్కారం వరకు ప్రతి విషయంలో ప్రత్యేక చొరవ**

**"తీమ్మక్కపల్లిని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం"**

**గ్రామ ప్రజల్లో కొత్త ఆశలు నింపుతున్న అభివృద్ధి కార్యక్రమాలు**





**కామారెడ్డి రూరల్ మే 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని తీమ్మక్కపల్లి గ్రామం ప్రస్తుతం అభివృద్ధి బాటలో దూసుకుపోతోంది. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. గ్రామంలో గత ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తించి వాటికి శాశ్వత పరిష్కార మార్గాలు చూపుతూ గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. "గ్రామం అభివృద్ధి చెందితేనే ప్రజల జీవన స్థాయి మెరుగవుతుంది" అనే ఆలోచనతో ముందుకు సాగుతున్న సర్పంచ్ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా గ్రామ ప్రజలకు నిత్యజీవితంలో ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ వీధుల్లో వెలుగులు నింపిన సోలార్ లైట్లు గ్రామంలో రాత్రివేళ చీకటి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయించారు. విద్యుత్ కోతలు ఉన్నా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సోలార్ విధానాన్ని ప్రోత్సహించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ హిత విధానాలను గ్రామంలో అమలు చేయాలనే సంకల్పంతో సర్పంచ్ ముందుకు సాగుతున్నారు. స్మశానవాటికకు రోడ్డు -- ఎన్నో ఏళ్ల సమస్యకు ముగింపు గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న స్మశానవాటిక రహదారి సమస్యను సర్పంచ్ ప్రత్యేకంగా తీసుకొని పనులు ప్రారంభించారు. గతంలో వర్షాకాలంలో స్మశానవాటికకు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు రోడ్డు నిర్మాణంతో ఆ సమస్యకు పరిష్కారం లభించిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కందకాలు, నీటి కాలువల నిర్మాణం వర్షపు నీరు గ్రామ వీధుల్లో నిల్వ ఉండకుండా నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచేందుకు కందకాలు, నీటి కాలువల నిర్మాణ పనులు చేపట్టారు. దీని వల్ల దోమల సమస్య తగ్గడంతో పాటు గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొంది. వర్షాకాలంలో రహదారులు దెబ్బతినకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రోడ్ల విస్తరణ -- రాకపోకలకు సౌకర్యం గ్రామంలో చిన్న రహదారుల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్ రోడ్ల వెడల్పు పనులను ప్రారంభించారు. ప్రధాన వీధులు విశాలంగా మారడంతో వాహనదారులు, గ్రామ ప్రజలు సౌకర్యంగా రాకపోకలు సాగిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి మౌలిక వసతులు ఎంత ముఖ్యమో తెలియజేస్తూ పనులు వేగవంతం చేస్తున్నారు. హరితహారం కార్యక్రమాలతో పచ్చదనానికి ప్రాధాన్యం పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో భారీ ఎత్తున హరితహారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో మొక్కలు నాటించి వాటి సంరక్షణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. "ప్రతి ఇంటి ముందు ఒక మొక్క" అనే నినాదంతో గ్రామ ప్రజల్లో పర్యావరణంపై చైతన్యం తీసుకొస్తున్నారు. ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల సంరక్షణ గ్రామంలో భూగర్భ జలాలు పెరగాలనే ఉద్దేశంతో ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలకు సూచిస్తూ నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి తీమ్మక్కపల్లి గ్రామాన్ని పరిశుభ్రమైన గ్రామంగా మార్చాలనే లక్ష్యంతో ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. గ్రామంలోని కాలనీలు, వీధులు శుభ్రంగా ఉండేందుకు పారిశుద్ధ్య సిబ్బందిని సమర్థవంతంగా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగంపై అరికట్టింపు ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్ని గ్రామ ప్రజలకు వివరించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించేందుకు మహిళా సంఘాలు, యువతను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు ప్రోత్సాహం

మహిళల ఆర్థికాభివృద్ధికి సర్పంచ్ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. డ్వాక్రా గ్రూపులు సకాలంలో రుణాలు చెల్లించేలా ప్రోత్సహిస్తూ మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లేందుకు సహకరిస్తున్నారు. మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రజల మధ్యే ఉంటూ సమస్యల పరిష్కారం

గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ ప్రజల మధ్యే ఉంటున్నారు. చిన్న చిన్న వివాదాలను పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కరిస్తూ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లకుండా చూస్తున్నారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రజలతో నిరంతరం చర్చలు జరుపుతున్నారు.

పండుగలు, సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర

గ్రామంలో జరిగే పండుగలు, జాతరలు, సామాజిక కార్యక్రమాల్లో సర్పంచ్ చురుకుగా పాల్గొంటూ గ్రామ ప్రజలతో మమేకమవుతున్నారు. ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు యువతను ప్రోత్సహిస్తూ గ్రామంలో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తున్నారు. ప్రజల ప్రశంసలు అందుకుంటున్న సర్పంచ్ సేవలు

గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ సేవలను గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. "పదవి కోసం కాదు... ప్రజల కోసం పనిచేస్తున్నారు" అంటూ స్థానికులు అభినందిస్తున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఇతర గ్రామాల ప్రజలు కూడా తీమ్మక్కపల్లి వైపు ఆసక్తిగా చూస్తున్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ ముందుకు సాగుతున్న సర్పంచ్ సేవలు ఆదర్శప్రాయమని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. సమిష్టి కృషితో తీమ్మక్కపల్లిని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలబెట్టాలని గ్రామ ప్రజలు సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

## ఇస్రోజీవాడి గ్రామంలో నూతన మోటార్ బిగింపు

**తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా గ్రామ పంచాయతీ కీలక చర్య**

**గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి**

**కామారెడ్డి రూరల్ మే 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలోని 2వ వార్డులో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతన మోటార్ బిగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేసవి కాలంలో నీటి కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ మోటార్‌ను ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ తెలిపారు. గ్రామ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడం గ్రామ పంచాయతీ ప్రధాన లక్ష్యమని, గ్రామంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు పంచాయతీ కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి సమస్య తీవ్రంగా మారకుండా ఉండేందుకు బోర్లు, మోటార్లు, పైపులైన్ మరమ్మతులు వంటి పనులను దశలవారీగా చేపడుతున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి కార్యక్రమాన్ని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామంలో తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి సమస్యలను పరిష్కరించేందుకు పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తోందన్నారు. గ్రామ ప్రజలు కూడా నూతన మోటార్ ఏర్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ పంచాయతీ తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. ఎన్నో రోజులుగా ఎదురవుతున్న నీటి సమస్యకు ఈ మోటార్ ద్వారా ఉపశమనం లభిస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న సర్పంచ్ చిందం మల్లేష్‌ను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కేసు నమోదైన అరెస్టు చేయరా.



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** పోక్సో కేసులో నిందితుడైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ ను ఇంకా అరెస్టు చేయకపోవడంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఏర్గట్ల మండల కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారులపై జరిగే నేరాల విషయంలో ప్రభుత్వం, పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. పోక్సో వంటి తీవ్రమైన కేసుల్లో రాజకీయ ప్రభావాలు లేకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై బాలికకు సంబంధించిన పోక్సో కేసు నమోదైనా ఇప్పటికీ అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. బాధితురాలి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. బాధిత కుటుంబ సభ్యులు ఆత్మహత్య హెచ్చరికలు చేసిన తర్వాతే పోలీసులు స్పందించి కేసు నమోదు చేశారని ఆరోపించారు. పోక్సో వంటి తీవ్రమైన కేసులో నిందితుడి అరెస్టులో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నించారు. కేసు విషయంలో రాజకీయ ప్రభావాలు పనిచేస్తున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో పరోక్షంగా మద్దతు ఇస్తున్నట్టుగా కనిపిస్తోందని ఆరోపించారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జిపిఓ లకు అసిస్టెంట్లను నియమించాలి



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి మే** 11జీపీఓలకు అసిస్టెంట్లను నియమించాలి గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పనిచేస్తున్న జీపీఓలకు తగిన సంఖ్యలో అసిస్టెంట్లను ప్రభుత్వం నియమించాలని అని జిల్లా జిపిఓ అసిస్టెంట్ అధ్యక్షులు పృథ్వీరాజ్ అన్నారు ప్రజలు కోరుతున్నారు. జిపిఓ వచ్చిన వ్యవస్థ వచ్చినప్పటి నుండి సమస్యలు పరిష్కరించుట కొరకు కుల సర్టిఫికెట్ల విషయంలో కానీ భూమి విషయంలో కానీ ప్రభుత్వ పథకాల విషయంలో ఎంక్వయిరీ వెళ్లే చెప్పే రెవెన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించిన వ్యక్తి ఎవరూ లేరని తక్షణమే ప్రభుత్వం వెంటనే జీపీఓ లకు అసిస్టెంట్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం గ్రామంలో జిపిఓ ఒక్కడే ఉండడం వల్ల పని ఒత్తిడి ఎక్కువ అవుతుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామ పాలన అధికారులకు అసిస్టెంట్లను నియమించాలని సంఘం పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు నిజామాబాద్ జిల్లా జిపిఓ అసిస్టెంట్ అధ్యక్షులు సంఘం పృథ్వీరాజ్ ప్రస్తుతం అనేక గ్రామ పంచాయతీల్లో పనిభారం అధికంగా ఉండటంతో జీపీఓలు అన్ని పనులను సమయానికి పూర్తి చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పన్నుల వసూళ్లు, పారిశుధ్య నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, జనన మరణ ధృవపత్రాల జారీ వంటి అనేక బాధ్యతలు ఒక్కరిపై పడుతున్నాయని తెలిపారు. అసిస్టెంట్ల నియామకం ద్వారా గ్రామ ప్రజలకు వేగవంతమైన సేవలు అందడంతో పాటు కార్యాలయ పనితీరు మరింత మెరుగుపడుతుందని అభిప్రాయపడుతున్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే స్పందించి జీపీఓలకు అసిస్టెంట్లను నియమించాలని ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు...

**కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి...**



**రుద్రూర్, మే 12 (ప్రజా జ్యోతి ) :** రుద్రూర్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరి సునీత చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, నాయకులు పత్తి రాము, తోట సంగయ్య, అక్కపల్లి నాగేందర్, గౌడ సంఘం అధ్యక్షులు గుండూరి విఠల్ గౌడ్, సుధాకర్ గౌడ్, సతీష్ గౌడ్, నారా గౌడ్, శ్రీను గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన ఇందూరు విద్యార్థులకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సన్మానం....




**ప్రజా జ్యోతి బోధన్. మే. 12..** నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని ఇందూరు పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను కనబరిచారు విద్యార్థులు నిరంతర శ్రమ పట్టుదలతో కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యే అన్నారు ఎస్ఎస్సి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 583 మార్కులు సాధించిన.. విద్యార్థి సిబ్బల్. వార్ రామ్ చరణ్కి ఎమ్మెల్యే సన్మానించారు అనంతరం 573. మార్కులు సాధించిన విద్యార్థికి. హర్షవర్ధన్.కి సన్మానం చేయడం జరిగింది. 571. మార్కులు సాధించిన విద్యార్థికి గణేష్ కుమార్ కి ఎమ్మెల్యే సన్మానం చేయడం జరిగింది ఈ ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఇందూరు పాఠశాలకు మంచి పేరు ప్రాక్యతలు తీసుకొచ్చినందుకు వారిని ఎమ్మెల్యే గారు సన్మానించడం జరిగింది 569.. బి శ్యామ్ 568. దీపిక. సాక్షి. 567.. వైష్ణవి. 566.. నికిత. 564. మార్కులు సాధించి విజయ డంక మోగించారు. తమ పాఠశాల విద్యార్థులను సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్. తమ పాఠశాల విద్యార్థులు నిరంతర శ్రమతో ఎస్ఎస్సి ఫలితాలలో అత్యున్నత మార్కులు సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు

# ఇస్రోజీవాడిలో భక్తి పారవశ్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల 20వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు

**కుంకుమ పూజలు, దివ్య కళ్యాణం, అన్నసంతర్పణ, బోనాల ఊరేగింపులతో ఆధ్యాత్మిక సందడి**

**దప్పుల మోతలు, పోతరాజుల విన్యాసాలు, జై ఎల్లమ్మ నినాదాలతో మార్మోగిన గ్రామం**



**కామారెడ్డి రూరల్ మే 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామం లో గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల 20వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ మహోత్సవాల్లో భాగంగా ఈరోజు నిర్వహించిన కార్యక్రమాలు గ్రామ ప్రజలను, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో, రంగురంగుల తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామ వీధులన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో, యువకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనగా, చిన్నారులు సైతం ఉత్సాహంగా పండుగలో భాగమయ్యారు. డప్పుల మోతలు, తీన్మార్ నృత్యాలు, భక్తి గీతాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. వివాహిత మహిళలు అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు ప్రత్యేక పూజల్లో పాల్గొని హారతులు సమర్పించారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల దివ్య కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు సమీప గ్రామాల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది.

కళ్యాణ వేడుకల సమయంలో భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు అమ్మవారికి చీరలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మధ్యాహ్నం గ్రామ ప్రజలు, భక్తులకు భారీ స్థాయిలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యువకులు, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సేవా కార్యక్రమాల్లో మహిళలు, యువత చురుగ్గా పాల్గొని పండుగ విజయవంతానికి సహకరించారు. సాయంత్రం నిర్వహించిన బోనాల ఊరేగింపు కార్యక్రమం మహోత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గ్రామ మహిళలు రంగురంగుల బోనాలను తలపై ధరించి డప్పుల మోతలు, తీన్మార్ నృత్యాలు, పోతరాజుల విన్యాసాల మధ్య ఘనంగా ఊరేగింపుగా తీసుకువెళ్లి ఎల్లమ్మ అమ్మవారికి సమర్పించారు. "జై ఎల్లమ్మ తల్లి", "జై రేణుకమ్మ" నినాదాలతో గ్రామమంతా మార్మోగిపోయింది. పోతరాజుల విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. యువకులు డప్పులు వాయిస్తూ ఊరేగింపుకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి సహకారంతో ప్రతి ఏడాది మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు, పంటల సమృద్ధి నెలకొనాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ గ్రామ యువత, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయడం వల్ల మహోత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రామ సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకునేందుకు ఇలాంటి పండుగలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కడారి రాజమల్లు, క్యాషియర్ కనుకంటి సాయిలు, బాలమల్లు, కొత్తరాజు, భూమయ్య, రాజు, మహిపాల్, పెంటయ్య, రాజేందర్, పోచయ్య, రాజయ్య, సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ఆలయ మొగుళ్ల సాయిగౌడ్, రామాగౌడ్, పోతరాజులు ప్రత్యేక పూజల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాలను విజయవంతం చేశారు. మూడు రోజులపాటు కొనసాగుతున్న ఈ మహోత్సవాల్లో ఈరోజు బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించగా, రేపు బోనాల వనప్రవేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పండుగ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించి మహా మంగళహారతితో మహోత్సవాలను ముగించనున్నట్లు వెల్లడించారు. ఇస్రోజీవాడిలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలు గ్రామ ఐక్యతకు, భక్తి భావనకు ప్రతీకగా నిలిచాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొనగా, గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో అమ్మవారిని ప్రార్థిస్తూ మహోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు.

## నల్లవెల్లి గ్రామానికి ఉపాదామి ప్రథమ స్థానం అధికారుల సన్మానం




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే.** 12 ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో లేబర్ టర్న్ ఫుట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా గ్రామ సర్పంచ్ కన్య రాజేందర్ కు ఎంపీడీవో అనంతరావు సన్మానించారు ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో అనంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లలో కూడా అధికారులు అభినందించి సన్మానించారు గ్రామ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయడం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని ఎంపీడీవో అనంతరావు అన్నారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ రవి కి ప్రథమ బహుమతిగా 1000 నగదు ప్రోత్సాహకంగా అందజేశారు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను మరింత కృషి చేసి ఆదర్శంగా నిలవాలని ఎంపీడీవో అనంతరావు అన్నారు

## బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాపై ఇందల్వాయి చెక్‌పోస్ట్ వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీస్ కమిషనర్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే.** 12 ఇందల్వాయి మండల కేంద్రంలోని బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ బార్డర్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర సరిహద్దుల ద్వారా అక్రమంగా పశువులను తరలించే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని , అనుమానాస్పద వాహనాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల తనిఖీల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. రాత్రి వేళల్లో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించడం, బ్యారికేడ్లు మరియు హెచ్చరిక లైట్లు వినియోగించడం , వాహనాలను సురక్షిత ప్రాంతాల్లో నిలిపి తనిఖీలు నిర్వహించడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. చట్ట విరుద్ధంగా పశువుల రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డిచ్‌పల్లి సి.ఐ వినోద్ , ఇందల్వాయి ఎస్.ఐ జి. సందీప్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల పోలీసుల అవగాహన సదస్సు

**ఆన్లైన్ నేరాలపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి ఏర్గట్ల ఎస్.ఐ శ్రీనివాస్‌లి**



ప్రజాజ్యోతి,ఏర్గట్ల: **మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమం లో భాగంగా ఏర్గట్ల** మండలంలోని బట్టాపూర్ గ్రామపంచాయతీలో స్థానిక యువకులు గ్రామస్తులతో ఎస్సై శ్రీనివాస్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు డిజిటల్ మోసాలు రోడ్డు భద్రత డ్రంక్ అండ్ డ్రైవ్, ఆన్లైన్ గేమ్స్ ,ఏపీకే ఫైల్స్ మోసాలు ,మైనర్ డ్రైవింగ్ లాంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు .ప్రయాణం చేసేటప్పుడు మందు సేవించరాదని మైనర్లకు వాహనం ఇవ్వరాదని ప్రయాణం చేసేటప్పుడు వాహనాల పత్రాలతో పాటు హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మూడు దయానంద్ వీడిసి సభ్యులు మహిపాల్ రెడ్డి, గద్దల ముత్తెన్న, యుగేందర్,గ్రామస్తులు,యువకులు, హెడ్ కానిస్టేబుల్ సదసీవ్,కానిస్టేబుళ్లు వినయ్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## తాళ్లరామడుగులో ఉపాధి కూలీలతో ఎస్ఐ సమావేశం



**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే 12** సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామంలో మన ఊరు మన బాధ్యత ప్రగతి ప్రణాళిక లో భాగంగా తాళ్ల రామడుగులో ఉపాధి హామీ కూలీలతో సిరికొండ ఎస్సై రామకృష్ణ సమావేశం నిర్వహించారు ఎస్సై మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అలాగే గ్రామంలో శాంతిభద్రతలు యువకులు గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని ప్రజలు పోలీసులకు సహకరించాలనిఆయన తెలియజేశారు

## సమస్యలు ఆలకించి.. పరిష్కారానికి మార్గం చూపి... ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ప్రజల తాకిడి వివిధ గ్రామాల నుండి తరలిన ప్రజలు ప్రజల సమస్యలు ఆలకించిన ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి



**నిజామాబాదు రూలర్( ప్రజా జ్యోతి )**మే 12 నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మంగళవారం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ప్రజల సమస్యలను ఆలకించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజవర్గంలోని నిజామాబాద్ రూరల్, మోపాల్, ధర్పల్లి, సిరికొండ తదితర మండలాల నుండి సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలతో పాటు ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈ మేరకు వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలిరావడంతో క్యాంపు కార్యాలయం సందడిగా మారింది.

## బోర్గాం ను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి



**నిజామాబాదు రూలర్( ప్రజా జ్యోతి)** మే 12కో ఆప్షన్ సభ్యునిగా ఎన్నికైన కల్లెడ అశోక్ కల్లెడ అశోక్ నేతృత్వంలో ఎమ్మెల్యేను కలిసిన బోర్గాం ప్రజలు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పిలుపు ప్రతిపక్షాల పై మండిపాటు బీజేపీ,బీఆర్ఎస్ ఉచ్చులో పడొద్దని సూచన నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యునిగా ఎన్నికైన కల్లెడ అశోక్ డివిజన్ నంబర్ 5 బోర్గాం (పీ) ప్రజలతో కలిసి నిజామాబాద్ రూరల్ నియోజవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని కలిశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత ప్రాధాన్యం ఉంటుందని అందుకు నిదర్శనమే కల్లెడ అశోక్ కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నిక అని తెలిపారు. బోర్గాం లో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బోర్గాం లో కాంగ్రెస్ పార్టీ ఇంకా పుంజుకోవాలని అందుకు కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. అటు బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల ట్రాప్ లో పడొద్దని హితవు పలికారు. భారత్ మాతకి జై అంటే దేశభక్తుడు అయిపోతే స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన కాంగ్రెస్ అగ్రతనేతల త్యాగాలు ఎలాంటివో ప్రజలు గమనించాలని కోరారు. ఇప్పటికే బోర్గాం అభివృద్ధిలో భాగంగా దాదాలు రూ. 2 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఒక్క అభివృద్ధి పనులే కాకుండా బోర్గాం ప్రజల కష్టసుఖాల్లో తోడుగా అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోర్గాం (పీ) ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మైనర్ బాలికపై అత్యాచారంకు పాల్పడిన కేంద్ర సహాయ మంత్రి కుమారుడు బండి సాయిభగిరథ్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అమ్మాయిలపై అకృత్యాలకు తనకుమారుడిని ప్రోత్సహిస్తున్న బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రగతి శీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పి రమ డిమాండ్ చేశారు




**సిరికొండ ( ప్రజా జ్యోతి)**మే 12 సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో మంగళవారం నాడు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి శీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పి రమ మాట్లాడుతు : కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వంను చూసుకొని మహిళాలపై అకృత్యాల చేస్తున్నారు అని, అత్యాచారాలు, హింస పెరిగి పోయింది అన్నారు. కేంద్ర మంత్రి అయి ఉండి ఒక మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఆ సంఘటనను మసిబూసి మారేడు కాయ చేయడం సిగ్గుచేటు అన్నారు.

కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ భాధితురాలికి అండగా ఉండాల్సింది పోయి బెదిరించడం, కేసును తారుమారు చేయడం కోసం చూడడం సిగ్గుచేటు అన్నారు.

ఒప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భాధితురాలికి అండగా ఉండి, మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన బండి సాయిభగత్ ను కాలయాపన లేకుండా అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలి అని, బండి సంజయ్ తన కేంద్ర సహాయ మంత్రి పదవికి రాజీనామ చేయాలి అని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ప్రగతి శీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) సిరికొండ సంయుక్త మండల కమిటీ అధ్యక్షురాలు ఇ జెమున, గ్రామ, మండల నాయకులు ఎస్ గంగామణి,ఏ సావిత్రి, ఎస్ బాలలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్న ఇందల్వాయి గ్రామస్తులు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** మే. 12 ఇందల్వాయి మండలం పరిధిలోని ఇందల్వాయి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించగా గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున హాజరై అక్షింతలు వేసి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రసాద విందు అందించారు. కార్యక్రమంలో మొత్తం ఆధ్యాత్మిక వాతావరణం లో భక్తి పరవశంతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దాసరి అంజయ్య తొగరి నరసయ్య గన్నారం చిన్న నరసయ్య సూపర్ సాయిలు మాజీ సర్పంచ్ పాశం నర్సింలు మాజీ సర్పంచ్ పాశంకుమార్ బాల్ సాయిలు నామాల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఐడి సీఎం డైరెక్టర్ ఆనంద్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ గ్రామ సర్పంచ్ లోకని గంగమని గంగారం ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డ్ మెంబర్ లక్ష్మి యూ. గంగారం దాసరి శంకరి నాంపల్లి వీరయ్య కె.పి గంగారం కమ్మరి కాశీరాం తదితరులు పాల్గొన్నారు

## సిరికొండలో ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్లు తనిఖీ



**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే 12** సిరికొండ మండలంలో ని కొండూరు మైలారం, సిరికొండ కేంద్రాలను,ఐకెపి డిపిఎం మోహన్ సందర్శించారు ఆయన ఇప్పటివరకు జరిగిన, కొనుగోలు ట్యాబ్ ఎంట్రీల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు ట్యాబ్ ఎంట్రీ లో ఏమైనా సాంకేతిక సమస్యలపై ఆరా తీశారు కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏపిఎం సువర్ణ సీసీలు నరసయ్య సీఏ రైతులు పాల్గొన్నారు

## జాతీయ ఎస్టి కమిషన్ ఆదేశాల మేరకు పాకాల గ్రామాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్‌లి



**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే 12** సిరికొండ మండలం పాకాల గ్రామం సమస్యలపై ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ విచారణలో భాగంగా నిజాంబాద్ కలెక్టర్ స్వయంగా పాకాల గ్రామాన్ని సందర్శించి పరిస్థితులు పరిశీలించాలని ఆదేశించారు మూడు నెలల్లో పాకాల గ్రామ రోడ్డు మరియు త్రాగునీరు సౌకర్యం విద్యా సౌకర్యం మౌలిక వసతులు కల్పించాలని అని ఆదేశించడం జరిగింది అందులో భాగంగా అడిషనల్ కలెక్టర్ పాకాల గ్రామాన్ని సందర్శించి వివిధ ఉన్నంత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మూడు రోజుల్లో సమస్యలపై రిపోర్టు అందించాలని గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంపై అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఆ శాఖ ఏఈ అర్షత్ ను పిలిచి గ్రామానికి నీళు అందించే ప్రయత్నం చేయాలని తెలిపారు పాకాల గ్రామానికి రింగ్ రోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో గ్రామస్తులు పాల్గొన్నారు

## బిజినెస్

# 16 లక్షల కోట్ల సంపద ఆవిరి..
# నాలుగు రోజులుగా మదుపర్లకు భారీ నష్టాలు

వెంటాడిన అమెరికా-ఇరాన్ యుద్ధ భయాలు



**న్యూఢిల్లీ :** దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. అమెరికా-ఇరాన్ దేశాల మధ్య యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకుంటుండటంతో చమురు ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం మదుపర్లలో ఆందోళన పెంచింది. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో వరుసగా నాలుగోరోజూ మంగళవారం కూడా సూచీలు రెండు శాతానికి పైగా నష్టపోయాయి. ఇంట్రాడేలో 1,500 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 1,456.04 పాయింట్లు లేదా 1.92 శాతం కోల్పోయి 74,559.24 పాయింట్ల వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ కూడా 436.30 పాయింట్లు లేదా 1.83 శాతం పతనం చెంది 23,379.55 వద్ద స్థిరపడింది. వరుస పతనాలకు మదుపర్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వరుసగా నాలుగు రోజుల్లో మదుపరులు ఏకంగా రూ.16.77 లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. దీంతో బీఎస్ఈలో లిస్టైన సంస్థల కంపెనీల విలువ రూ.16.77 లక్షల కోట్లు కరిగిపోయి రూ.4,56,02, 981.70 కోట్ల(4.77 ట్రిలియన్ డాలర్ల)కు జారుకున్నది. గత నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 3,399.28 పాయింట్లు లేదా 4.36 శాతం కోల్పోయింది.

### ఏఐ దెబ్బకు ఐటీ షేర్లు విలవిల


ఐటీ రంగ షేర్లు విలవిలలాడాయి. ఐటీ సంస్థల లాభాలపై ఏఐ తీవ్రస్థాయిలో ప్రతికూల ప్రభావం చూపనున్నదన్న అంచనాలు వెలువడటం ఈ రంగ షేర్లు తీవ్ర ఒత్తిళ్లకు గురయ్యాయి. దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన టెక్ మహీంద్రా షేరు అత్యధికంగా 4.44 శాతం నష్టపోయింది. దీంతోపాటు హెచ్‌సీఎల్ టెక్నాలజీ 4.11 శాతం, టీసీఎస్ 3.84 శాతం, విప్రో 3.59 శాతం, ఇన్ఫోసిస్ 3.09 శాతం, హెక్సావేర్ టెక్నాలజీ 1.42 శాతం చొప్పున పతనం చెందాయి. బీఎస్ఈ ఐటీ ఇండెక్స్ సూచీ ఏకంగా 4 శాతం వరకు నష్టపోయింది. ఏఐతో ఐటీ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని, దీంతో ఉద్యోగాలు పోవడంతోపాటు ఆయా సంస్థల లాభాలు తగ్గుముఖం పట్టనున్నాయని, దీంతో ఈ రంగ షేర్లు భారీగా పతనమయ్యాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. అమెరికాకు చెందిన ఏఐ సంస్థ కొత్తగా ఓపెన్‌ఏఐ కంపెనీని ప్రారంభించడం కూడా పతనానికి ఆజ్యంపోసింది.

# ఆగని రూపాయి పతనం..
## 40 పైసలు నష్టపోయి 95.68కి జారుకున్న విలువ



**ముంబై :** రూపాయి కకావికలమవుతున్నది. రోజుకొక కనిష్ఠ స్థాయికి జారుకుంటున్న మారకం విలువ పాతాళంలోకి పడిపోయింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మంగళవారం మరో 40 పైసలు కోల్పోయి చారిత్రక కనిష్ఠ స్థాయి 95.68కి జారుకున్నది. అమెరికా-ఇరాన్ దేశాల మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లో అలజడికి కారణమైందని ఫారెక్స్ ట్రేడర్ వెల్లడించారు. పశ్చిమాసియాలో పది వారాలుగా కొనసాగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాను మరింత కఠినతరం చేస్తున్నదన్న భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేశాయని తెలిపారు. అమెరికా మద్దతు ఉన్న శాంతి ప్రతిపాదనపై టెహ్రాన్ ఇచ్చిన తాజా స్పందనను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పూర్తిగా ఆమోదయోగ్యం కాదని తిరస్కరించిన తర్వాత ఆ భయాలు మరింత పెరిగాయి. వీటికి తోడు చమురు వినియోగం తగ్గించడంతోపాటు బంగారం కొనుగోళ్లు నిలిపివేయాలని ప్రధాని సూచన కూడా కరెన్సీ మార్కెట్లో అలజడికి కారణమైందన్నారు. 95.57 వద్ద ప్రారంభమైన డాలర్-రూపాయి ఇంట్రాడేలో చారిత్రక కనిష్ఠ స్థాయి 95.74కి పడిపోయింది. చివరకు నిన్నటి ముగింపుతో పోలిస్తే 40 పైసలు కోల్పోయి 95.68 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా 79 పైసలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## అమెజాన్ బజార్ జోష్




**హైదరాబాద్ :** అమెజాన్ బజార్‌కు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ ఆర్డర్లు నాలుగింతలు పెరిగాయి. గడిచిన ఏడాదికాలంలో ఒక హైదరాబాద్‌లోనే నాలుగింతల ఆర్డర్లు అధికమయ్యాయని అమెజాన్ బజార్ హెడ్ సమీర్ లాల్వానీ తెలిపారు. ప్రస్తుతేడాది తొలి నాలుగు నెలల్లో తెలుగు రాష్ట్రాల్లో కొత్త కస్టమర్లు నాలుగింతలు చేరారని తెలిపారు.ఎశిబతీఅర్ ఐవర్‌అఫ్‌అశీఅం వీటిలో మహిళా ఫ్యాషన్ ఆర్డర్లు ఆరు రెట్లు అధికమవగా, గృహోపకరణాలు ఎనిమిదింతలు, ఎలక్ట్రానిక్ యాక్సెస్సరీస్ నాలుగింతలు చొప్పున పెరిగాయని చెప్పారు. ఏపీ, తెలంగాణ నుంచి సంస్థకు 75 వేల సెల్లర్లు ఉన్నారు. మెట్రో నగరాలతోపాటు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుంచి ఆర్డర్లు పెరిగాయన్నారు.

## జీడీపీ 6 శాతమే
## మూడీస్ రేటింగ్స్ అంచనా




**న్యూఢిల్లీ :** ఈ ఏడాదికిగాను భారత ఆర్థిక వృద్ధిరేటు అంచనాకు ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్స్ ఏజెన్సీ మూడీస్ కోత పెట్టింది. 0.8 శాతం పడిపోయి 6 శాతానికే పరిమితం కావచ్చని మంగళవారం అంచనా వేసింది. అధిక ఇంధన ధరల నేపథ్యంలో మందగించిన వినిమయం, పెట్టుబడులు, పారిశ్రామిక కార్యకలాపాలు.. జీడీపీ వృద్ధిని దెబ్బతీస్తున్నాయని ఈ నెలకుగాను విడుదల చేసిన ప్రపంచ స్థూల ఆర్థిక ముఖచిత్రం అప్‌డేట్‌లో పేర్కొన్నది. 'అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిస్థాయిలో అమలుకాకపోవడం.. ప్రపంచ ఆర్థిక అనిశ్చిత పరిస్థితులకు కారణమవుతున్నది. ఈ క్రమంలోనే భారత జీడీపీ ఈ ఏడాది 0.8 శాతం క్షీణించవచ్చు' అని మూడీస్ తెలిపింది. వచ్చే ఏడాదికిగాను అర శాతం తగ్గి 6 శాతంగానే దేశ జీడీపీ నమోదు కావచ్చన్నది. అయితే మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితులు చక్కబడితే భారత ఆర్థిక వ్యవస్థ కోలుకోవచ్చన్నది.

# సన్ ధమాల్..
# 86కే కుప్పకూలిన హైదరాబాద్

## దెబ్బకొట్టిన రబాడ, హోల్డర్.. 82 రన్స్ తేడాతో గెలిచి టాప్ ప్లేస్‌కు గుజరాత్



**అహ్మదాబాద్**

భారీ స్కోర్లు కొడుతూ.. పెద్ద టార్గెట్లను అలవోకగా కరిగిస్తూ టాప్ గేర్‌లో దూసుకెళ్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు షాక్. బౌలింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై గుజరాత్ టైటాన్స్ పేసర్లు కొట్టిన దెబ్బకు ఆరెంజ్ ఆర్మీ నేలకు దిగింది. బ్యాటర్ల మూకుమ్మడి వైఫల్యంతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 82 పరుగుల తేడాతో జీటీ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ఆ జట్టు ఇచ్చిన 169 పరుగుల లక్ష్య ఛేదనలో రైజర్స్ 14.5 ఓవర్లలో 86 రన్స్‌కే కుప్పకూలింది. కెప్టెన్ కమిన్స్ (19) టాప్ స్కోరర్. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కగిసో రబాడ (3/28), జేసన్ హోల్డర్ (3/20) దెబ్బ కొట్టారు. తొలుత సాయి సుదర్శన్ (44 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 61), వాషింగ్టన్ సుందర్ (33 బంతుల్లో7 ఫోర్లు, 1 సిక్స్‌తో 50) అర్ధశతకాలతో రాణించగా టైటాన్స్ 20 ఓవర్లకు 168/5 స్కోరు చేసింది. ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ తలోరెండు వికెట్లు పడగొట్టారు. 12 మ్యాచ్‌ల్లో వరుసగా ఐదో, ఓవరాల్‌గా ఎనిమిదో విజయంతో జీటీ టాప్ ప్లేస్‌కు దూసుకెళ్లగా.. అన్నే మ్యాచ్‌ల్లో ఐదో ఓటమితో రైజర్స్ మూడో స్థానానికి పడిపోయింది.ఎశిబతీఅర్ ఐవర్‌అఫ్‌అశీఅం

### పేస్‌కు దాసోహం

కొత్త బంతితో రబాడ, మహ్మద్ సిరాజ్ మిడిల్ ఓవర్లలో హోల్డర్ నిప్పులు చెరగడంతో హైదరాబాద్ బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. జట్టుకు వెన్నెముకలాంటి ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (0), అభిషేక్ శర్మ (6) ఘోరంగా నిరాశపరచడంతో రైజర్స్ ఏదశలోనూ ప్రత్యర్థికి పోటీ ఇవ్వలేకపోయింది. స్కోరుబోర్డుపై పరుగు చేరకుండానే సిరాజ్ తొలి ఓవర్లో హెడ్ వికెట్ కోల్పోయిన రైజర్స్‌కు రబాడ చుక్కలు చూపించాడు. పిచ్‌పై పచ్చికను సద్వినియోగం చేసుకుంటూ ఖతర్నాక్ బంతులతో రఫ్ఫాడించడంతో ఎస్ఆర్‌హెచ్ ఆపసోపాలు పడింది. తన వరుస ఓవర్లలోఅభి, ఇషాన్ (11), స్మరణ్ (9)ను ఔట్ చేయడంతో పవర్ ప్లే ముగిసేసరికి 34/4తో హైదరాబాద్ దిక్కుతోచని స్థితిలో నిలిచింది. సూపర్ ఫామ్‌లో ఉన్న క్లాసెన్ (14) కూడా జట్టును ఆదుకోలేకపోయాడు. సలీల్ అరోరా (16)తో కలిసి కాసేపు మాత్రమే ప్రతిఘటించాడు. రబాడ అద్భుత స్పెల్ తర్వాత ప్రసిధ్ కృష్ణ, హోల్డర్ జీటీ బౌలింగ్ దాడిని కొనసాగించి రైజర్స్‌ను దెబ్బకొట్టారు. పదో ఓవర్లో కీపర్ క్యాచ్‌తో అరోరాను ప్రసిధ్ పెవిలియన్ చేర్చితే.. ఆ వెంటనే క్లాసెన్‌తో పాటు నితీశ్ రెడ్డి(2) పని పట్టిన హోల్డర్ 13వ ఓవర్లో శివంగ్ కుమార్ (4)ను ఎనిమిదో వికెట్‌గా ఔట్ చేయడంతో హైదరాబాద్ ఓటమి ఖాయమైంది.

### ఆదుకున్న సాయి, సుందర్

క్లిష్టమైన వికెట్‌పై టాపార్డర్‌లో సాయి సుదర్శన్, మిడిల్‌లో ఆల్‌రౌండర్ సుందర్ సత్తా చాటడంతో గుజరాత్ మంచి స్కోరే చేసింది. యువ పేసర్ ప్రఫుల్ హింగే వరుస ఓవర్లలో రెండు కీలక వికెట్లు పడగొట్టడంతో పవర్ ప్లేలో టైటాన్స్ 34 రన్స్ మాత్రమే చేయగలిగింది. సీజన్‌లో నిలకడగా ఆడుతున్న గిల్ (5).. మూడో ఓవర్లో హింగే విసిరిన రెండో బంతిని మిడాన్‌లో క్లాసెన్‌కు క్యాచ్ ఇవ్వడంతో ఆ జట్టు తొలి వికెట్ కోల్పోయింది. అదే ఊపులో హింగే.. ఆరో ఓవర్లో బట్లర్ (7)నూ పెవిలియన్‌కు చేర్చాడు. ఈ దశలో నిశాంత్ (22), వాషింగ్టన్‌తో కలిసి సాయి టైటాన్స్‌ను ఆదుకున్నాడు. సన్‌రైజర్స్ బౌలర్లు కట్టుదిట్టమైన బంతులతో నియంత్రించినా సింగిల్స్, డబుల్స్‌తో పాటు వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ రన్‌రేట్ పడిపోకుండా ఆడాడు. జోరుమీద కనిపించిన నిషాంత్‌ను కమిన్స్ ఔట్ చేసినా అతడి స్థానంలో వచ్చిన వాషింగ్టన్.. సాయికి అండగా నిలిచి స్కోరుబోర్డును నడిపించాడు. ఈ క్రమంలో సుదర్శన్ వరుసగా మూడోఅర్ధశతకాన్ని పూర్తిచేశాడు. కానీ ఫిఫ్టీ భాగస్వామ్యం తర్వాత ఈ జోడీని సకిబ్.. సాయిని ఔట్ చేయడం ద్వారా విడదీశాడు. మలింగ వేసిన 19వ ఓవర్లో సుందర్.. 4,4, 6తో బాదగా చివరి ఓవర్లోనూ 10 రన్స్ రావడంతో టైటాన్స్ స్కోరు 160 మార్కు దాటింది.

1 ఐపీఎల్‌లో సన్‌రైజర్స్‌కు ఇదే అత్యల్ప స్కోరు. 2019లో ముంబైతో మ్యాచ్‌లో 96 రన్స్‌కు ఆలౌటైన రికార్డు బ్రేక్ అయింది.

### సంక్షిప్త స్కోర్లు

గుజరాత్: 20 ఓవర్లకు 168/5 (సుదర్శన్ 61, సుందర్ 50, హింగే 2/17, సకిబ్ 2/37);

హైదరాబాద్: 14.5 ఓవర్లలో 86 ఆలౌట్ (కమిన్స్ 19, సలిల్ 16, హోల్డర్ 3/20, రబాడ 3/28)

## స్పోర్ట్స్

## సాత్విక్ జోడీ బోణీ



**బ్యాంకాక్ :** థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి శుభారంభం చేసింది. మంగళవారం జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో నాలుగో ర్యాంకర్స్ సాత్విక్-చిరాగ్ 21-19, 21-23, 21-10తో ముహ్ పుత్రా ఎరవిన్సియా-బగస్ మౌలానా (ఇండోనేషియా) జోడీపై గెలిచారు. 64 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో తొలి గేమ్‌లో 11-16తో వెనుకబడ్డా ఆ తర్వాత వరుసగా ఏడు పాయింట్లు సాధించిన సాత్విక్ జోడీ ఆ గేమ్‌ను సొంతం చేసుకుంది. నువ్వానేనా అన్నట్టుగా సాగిన రెండో గేమ్‌లో 14-17తో వెనుకంజలో ఉండి తర్వాత పుంజుకున్నా ఇండోనేషియా షట్లర్లు పట్టు విడువకుండా ప్రయత్నించి సఫలమయ్యారు. ఇక నిర్ణయాత్మక మూడో గేమ్‌లో మాత్రం భారత జంట బ్రేక్‌కు ముందే 11-5తో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. అదే జోరుతో మ్యాచ్ గెలిచి టోర్నీలో ముందంజ వేసింది.

## తొలి టెస్టులో పాక్ చిత్తు



**ఢాకా :** స్వదేశంలో పాకిస్థాన్‌తో టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్ సంచలన విజయంతో సత్తాచాటింది. సొంతగడ్డపై టెస్టుల్లో ఇంతవరకూ పాక్‌ను ఓడించని ఆ జట్టు.. మంగళవారం ముగిసిన తొలి టెస్టులో 104 పరుగుల తేడాతో గెలిచి చరిత్రాత్మక విజయాన్ని నమోదుచేసింది. బంగ్లా నిర్దేశించిన 268 పరుగుల ఛేదనలో పాక్.. 163 రన్స్‌కే ఆలౌటై చిత్తుగా ఓడిపోయింది. నహీద్ రాణా (5/40) ఐదు వికెట్లతో విజృంభించగా తైజుల్ ఇస్లామ్, తస్కిన్ అహ్మద్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.

# జాతరలో డిష్యుం... డిష్యుం



జాతరలో రెచ్చిపోయి ఫైట్ చేస్తున్నారట రవితేజ. ఎందుకంటే 'ఇరుముడి' సినిమా కోసం అన్నమాట. ఆయన హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'ఇరుముడి'. ఈ చిత్రంలో రవితేజ కుమార్తెగా బేబీ నక్షత్ర, భార్య పాత్రలో ప్రియా భవానీశంకర్ నటిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. రవితేజ పాల్గొనగా ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారట. ఈ ఫైట్ జాతర బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందట. తండ్రీకూతుళ్ల ఎమోషన్ నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుందని తెలిసింది.

# రీ షూట్ వార్తలపై టీమ్ క్లారిటీ..



ది ప్యారడైజ్ మూవీని ఎలాంటి రీ షూట్ చేయడం లేదని స్పష్టం చేశారు. కొద్ది రోజులుగా మా సినిమాకు సంబంధించి నిరాధారమైన, బాధ్యతారహితమైన ఊహాగానాలు వినిపిస్తున్నాయని అన్నారు. అంతా మేము అనుకున్న విధంగానే ముందుకు సాగుతోందని తెలిపారు. ఇప్పటికే 100 రోజులకు పైగా షూటింగ్ విజయవంతంగా పూర్తయిందని వెల్లడించారు. మిగిలిన షెడ్యూల్ కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రణాళిక ప్రకారం జరుగుతోందని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. దయచేసి సోషల్ మీడియాలో వచ్చే రీ షూట్ లాంటి వార్తలు ఎవరు నమ్మవద్దని మూవీ టీమ్ కోరింది. మా అధికారిక మాధ్యమాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని.. ఏదైనా ఉంటే మేమే నేరుగా వెల్లడిస్తామని పేర్కొన్నారు. అవాస్తవ కథనాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా.. ఈ చిత్రంలో విలన్ శికంజ మాలిక్ పాత్రలో మోహన్ బాబు నటిస్తున్నాడు. ఈ ఏడాది ఆగస్ట్ 21న థియేటర్లలో సందడి చేయనుంది.

# నలుగురు పిల్లల అమ్మాయితో పెళ్లి.. ఆసక్తిగా టీజర్

సూర్య వశిష్ట, దీప్షిక హీరో, హీరోయిన్లుగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ రమణి కల్యాణం. ఈ ఎమోషనల్ డ్రామాకు విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని కైట్స్ క్రియేటివ్స్ బ్యానర్‌పై విజయ్ ఆదిరెడ్డి, మనోజ్ చింతిరెడ్డి. శ్రీనాథ్ పసుపులేటి, సంజయ్ వెంపరాల నిర్మిస్తున్నారు. కోర్ట్ మూవీ ఫేం రామ్ జగదీష్ డైలాగ్స్, స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. సీనియర్ నటి జయసుధ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ..'అందరికీ నమస్కారం. ఈ సినిమా నిర్మించిన నిర్మాతలకు అభినందనలు. ఈ సినిమాలో హీరో, హీరోయిన్‌లు అద్భుతంగా నటించారు. విజయ్ చాలా ప్యాషన్‌తో ఈ సినిమా తీశాడు. ఇది ఒక బ్యూటిఫుల్ ఫిల్మ్. ఈ మధ్యకాలంలో చిన్న సినిమాల్లో కూడా చాలా మంచి చిత్రాలు వస్తున్నాయి. 'రమణి కళ్యాణం' కూడా అలాంటి సినిమానే. మ్యూజిక్ కూడా చాలా అద్భుతంగా వచ్చింది. ఇది ఒక మంచి ఫీల్‌గుడ్ మూవీ. మే 22న ఈ సినిమా విడుదల అవుతోంది. అందరూ థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా' అని అన్నారు. డైరెక్టర్ విజయ్ ఆదిరెడ్డి మాట్లాడుతూ.. 'అందరికీ నమస్కారం. ఇది మంచి టీమ్ సపోర్ట్‌తో చేసిన సినిమా. ఈ కథను నమ్మి పనిచేసిన అందరికీ థ్యాంక్స్. హీరో, హీరోయిన్‌లు చాలా ప్యాషన్‌తో సహజంగా పాత్రల్లో ఒదిగిపోయారు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. రామ్ జగదీశ్ నా ఫ్రెండ్. ఈ సినిమాలో ఆయన చాలా చక్కని మాటలు రాశారు. నా రైటింగ్ టీమ్ అందరికీ థ్యాంక్యూ. సినిమాలు థియేటర్స్‌లోనే చూడాలి. ఆ అనుభూతి వేరు. అందరూ సినిమాలను థియేటర్స్‌లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను. మాకు ఎంతో సపోర్ట్ చేసిన జయసుధ గారికి ప్రత్యేక ధన్యవాదాలు' తెలిపారు. ఈ చిత్రంలో శ్రీనివాస్ రెడ్డి, శ్యామల, చైతు జొన్నల గడ్డ కీలక పాత్రల్లో నటించారు.



## ముగిసిన సమ్మర్ హాలీడేస్..
## 'వారణాసి' కొత్త షెడ్యూల్ ప్రారంభం




ప్రపంచ సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' ఇప్పుడు మరో కీలక దశలోకి అడుగుపెట్టింది. స్టార్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కొత్త షెడ్యూల్ నేటి నుంచి ప్రారంభమవుతోంది. కొద్దిరోజుల విరామం తర్వాత మళ్లీ షూటింగ్ మొదలవుతుండటంతో అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా రూపొందించిన భారీ సెట్లలో ఈ తాజా షెడ్యూల్ చిత్రీకరణ జరగనుంది. ఇందులో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా సహా ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కించేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. ఈ షెడ్యూల్ పూర్తయ్యాక సినిమా యూనిట్ విదేశీ లొకేషన్లకు వెళ్లనున్నట్లు సమాచారం. ముఖ్యంగా కెన్యా, యూరప్‌తో పాటు మరికొన్ని అరుదైన ప్రదేశాల్లో చిత్రీకరణ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాను కేవలం ఇండియన్ మూవీగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని రాజమౌళి ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల మెక్సికోలో జరిగిన ఓ ఇంటర్నేషనల్ ఈవెంట్‌లో 'వారణాసి'ని పరిచయం చేసిన చిత్రబృందం.. త్వరలో ఫ్రాన్స్‌లో కూడా భారీ ప్రమోషన్స్ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్స్ పరంగా హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండబోతుందనే టాక్ ఇప్పటికే ఇండస్ట్రీలో వినిపిస్తోంది. 'వారణాసి' కథ కూడా అత్యంత ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు సమాచారం. రామాయణంలోని కొన్ని కీలక ఘట్టాలను ఆధారంగా తీసుకుని.. ప్రపంచాన్ని చుట్టే ఓ సాహసికుడి ప్రయాణంలా ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. టైమ్ ట్రావెల్ ఎలిమెంట్స్‌తో సాగే ఈ కథ వారణాసి నుంచి మొదలై కెన్యా, అంటార్కిటికా వరకు విస్తరించనుందట. ముఖ్యంగా రామాయణ యుద్ధం నేపథ్యంతో రూపొందిస్తున్న 25 నిమిషాల భారీ యాక్షన్ ఎపిసోడ్ ఈ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యుద్ధ సన్నివేశం కోసం దాదాపు 60 రోజుల పాటు షూటింగ్ నిర్వహించినట్లు సమాచారం. ఈ చిత్రంలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తుండగా.. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. 'వారణాసి' 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇక నేటి నుంచి ప్రారంభమవుతున్న కొత్త షెడ్యూల్‌తో ఈ గ్లోబల్ ప్రాజెక్ట్ మరింత వేగంగా ముందుకు సాగనుంది.



# కొత్త ప్రపంచంలోకి...

'శంబాల' వంటి హిట్ మూవీ తర్వాత ఆది సాయికుమార్, యుగంధర్ ముని, షైనింగ్ పిక్చర్స్ నిర్మాతలు మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభిమోజు కాంబినేషన్‌లో మరో సినిమా ఖరారైంది. ఆది సాయికుమార్ హీరోగా యుగంధర్ ముని సమర్పణలో మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభిమోజు నిర్మించనున్న ఈ చిత్రానికి బృందా రవీందర్ దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రం కాన్సెప్ట్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ఆది మంచి మాస్ రోల్ చేయనున్నట్లు ఈ పోస్టర్ స్పష్టం చేస్తోంది. "ఎమోషన్స్‌తో పాటు హారర్ ఎలిమెంట్స్‌ను సరికొత్తగా చూపించనున్న చిత్రం ఇది. భయం, ఉత్కంఠ, అపరిమితమైన వినోదంతో ప్రేక్షకులను ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేలా మా సినిమా ఉంటుంది. సంగీతానికి ప్రాధాన్యం ఉన్న కథ ఇది " అని దర్శక--నిర్మాతలు పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీచరణ్ పాకాల.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967